


2వ పేజీలో..


## విపత్తుల నిర్వహణ అందరి బాధ్యత

**జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూలై 05

విపత్తుల నిర్వహణ అందరి బాధ్యత అని జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 06, జూలై 2025 16 పేజీలు


# యాదగిరిగుట్టలో స్వామివారికి..



**యాదగిరిగుట్ట, జూలై 5 ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం జన్మ నక్షత్రం స్వాతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ముఖమండపంలో అష్టోత్తర శతఘటభిషేక కార్యక్రమం జరిపారు. 100 కళాశాలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. జలాలతో పాటు సుగంధ ద్రవ్యాలు, పంచామృతం మిళితమైన వాటికి పంచసూక్త పఠణాలు చేశారు.

# జన్మనక్షత్ర వేడుకలు

మంగళ వాయిద్యాలతో శ్రీ స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన భక్తజనులు శ్రీ స్వామివారి ఆలయం లో జయ జయ ద్వానాలతో సంతోషం వ్యక్తం చేశారు. వేకువ జామున వేలాదిమంది భక్తులు గిరిప్రదక్షిణ చేశారు. ఆర్డిఓ కృష్ణారెడ్డి, డిఇఓ దోర్భల భాస్కర శర్మ, ఇతర ఆలయ అధికారులు, ఉద్యోగులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించారు.



**గిరిప్రదక్షిణ చేసిన వేలాది మంది భక్తులు**




## పదవుల భర్తీపై కాంగ్రెస్ ఫోకస్

2 లో..

### 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ

**స్థానిక సమరానికి సన్నద్ధం**

**కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బిసి సంక్షేమ సంఘం వినతి**

**సంక్షేమ పథకాల విస్తృత ప్రచారానికై నిర్ణయం**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సుదీర్ఘ పోరాట ఫలితంగా బీసీలు 42శాతం రిజర్వేషన్లు సాధించారు. వివిధ పార్టీలలోనే బీసీలు అంత ఐక్యత రాగానే ఆలపించి అనుకున్నది సాధించారు. బీసీల ఒత్తిడి మేరకు ఆందోళనల కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు కృషి చేస్తుంది. రాష్ట్ర శాసనసభలో కూడా 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేసింది. ఆ తర్వాత కేంద్రం ఆమోదించేలా ఒత్తిడి చేయాలని బీసీ సంఘాలు సూచించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా అడుగులు వేస్తుంది.

## ఉగ్రవాదుల చెరలో మిర్యాలగూడ వాసి



అమరలింగేశ్వరరావు

16వ పేజీలో..

మిర్యాలగూడ. జులై 5 ప్రభాతవార్త

ఆఫ్రికా దేశం బాలిలో ఉగ్రవాదుల చెరలో మిర్యాలగూడ వాసి అమర లింగేశ్వర రావు ఉన్నారు. ఏపీలోని పల్నాడు జిల్లా మాచర్ల జమ్మల మడకకు చెందిన కూరాకుల అమరలింగేశ్వరరావు స్వ స్థలం కాగా మిర్యాలగూడ

## ఆరేళ్లుగా.. ఎదురుచూపులే!

**కొత్త రైతులకు అందని ద్రాక్షలా మారిన పిఎం కిసాన్ నిధులు**


**నెరవేరని ప్రభుత్వ లక్ష్యం**

**అన్నదాతల దరిచేరని పీఎం కిసాన్ సమ్మాని నిధులు**

భువనగిరి, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసి పిఎం కిసాన్ నిధులు పొందడానికి అనేక మంది రైతులు ఆరేళ్లుగాఎదురుచూస్తున్నారు . యాదాద్రి భువనగిరి జిల్లాలో నిత్యం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ పిఎం

2 లో..



# పార్టీ, ప్రభుత్వ పదవుల భర్తీపై కాంగ్రెస్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

ఈనెల 4న హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళన కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని సభాముఖంగా హామీ ఇచ్చారు. దీంతో బీసీలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం రిజర్వేషన్ బిల్లు ఆమోదించే విధంగా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధిష్టానము సూచనల మేరకు బీసీల 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో అమలు చేసి తీరుతారని నమ్మకం బీసీల్లో ఏర్పడింది. ఇక కేంద్రంపై ఒత్తిడి తెచ్చే పనిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైంది. కేంద్రం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా ఒత్తిడి తేవాలని బీసీ సంక్షేమ సంఘాల నాయకులు హైదరాబాదులో శుక్రవారం మల్లికార్జున కర్గేకు వినతిపత్రం అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు ఖర్గేను కలసి విన్నవించారు. రాష్ట్రంలో బీసీల జనాభా ప్రకారం పదవులు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి తో పాటు ఇరువురికి మంత్రి పదవుల అవకాశం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా కార్పొరేషన్ పదవుల్లో బీసీలకు తగిన అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో 50 శాతానికి పైచిలుకు బీసీ జనాభా ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆచితూచి వ్యవహరిస్తుంది. ఏమాత్రం నిరక్ష్యం చేసిన జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టం జరుగుతుందని కాంగ్రెస్ జాతీయ అధిష్టానంతో పాటు రాష్ట్ర అధిష్టానం కూడా ఆలోచనలో పడింది. వరస ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము జాగ్రత్తగా అడుగులు వేస్తుంది. గ్రామపంచాయతీ సర్పంచుల, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మున్సిపాలిటీలు ఎన్నికలు వరుసగా జరగనున్నందున బీసీల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని నిర్ణయానికి కాంగ్రెస్ వచ్చింది. ఈ క్రమంలోనే హైదరాబాదులో జరిగిన సమ్మేళనంలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని బీసీలకు హామీ ఇచ్చింది. దీంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎన్నికల సమరానికి సన్నద్ధమవుతుంది. హైదరాబాదులో జరిగిన సమ్మేళనంలో పార్టీ కేడర్ ఎన్నికలకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు ఇవ్వడంతో పార్టీ శ్రేణులంతా గ్రామాల్లో ఎన్నికల సమరానికి సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీ, ప్రభుత్వ పదవులను ఈనెల 30 లోపు భర్తీ చేయాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశించారు. కొంతకాలంగా పదవుల కోసం ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురుచూస్తున్నారు. పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో చురుకైన పాత్ర పోషిస్తున్న పార్టీ నాయకులంతా పదవుల కోసం వేచి ఉన్నారు. పార్టీ పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కూడా ఇవ్వాల్సి ఉంది. ఈనెల 30 లోపు పదవులను భర్తీ చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పదవులు ఇస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా పనిచేసే పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపిస్తారని ఉద్దేశంతో పదవుల భర్తీకి శ్రీకారం చుట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు మంచిగా ఉందని సమర్థవంతమైన పాలన ప్రజలకు అందిస్తున్నారని ఏఐసీసీ అగ్రనేత ఖర్గే సభాముఖంగా అనడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. ఇదే ఉత్సాహంతో స్థానిక ఎన్నికల సమరం దూకుడు పెంచనున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం గొప్ప విషయమని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. కితాబు ఇచ్చారు. ఎలాంటి వర్గాలకు తావివ్వకుండా ఐక్యంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ఆదేశించారు. వర్గ విభేదాలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అంతా ఒక తాటిపై ఉండి పార్టీ ఆదిపత్యాన్ని నిలపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన నేపథ్యంలో కాంగ్రెస్లో ఐక్యత రాగం ఏర్పడనుంది. భారత రాష్ట్ర సమితి, బిజెపికి వ్యతిరేకంగా ఎన్నికల్లో యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని పేర్కొంటూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరేందుకు స్థానిక ఎన్నికల్లో బీసీల ఓట్లు పొందేందుకు కాంగ్రెస్ చర్యలు తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొంటూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించడంతో పార్టీ శ్రేణులంతా ఇక ప్రచారంలో మునిగి తేలనున్నారు. 18 నెలల్లో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నందున వాటన్నిటిని స్థానిక సంస్థల ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు పార్టీ శ్రేణులు లు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ధీమాతో కాంగ్రెస్ ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వంతో ఆమోదింప చేస్తే స్థానిక సమరంలో కాంగ్రెస్కు లబ్ధి జరగనుంది. అ ఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపే పనిలో కాంగ్రెస్ సిద్ధమవుతుంది. నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి గావించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ బిల్లు కూడా వెంటనే కేంద్ర ప్రభుత్వంతో ఆమోదించే విధంగా కాంగ్రెస్ అడుగులు వేస్తుంది.

# అరేళ్లుగా ఎదురుచూపులే!

(మొదటి పేజీ తరువాయి..)

కిసాన్ సమ్మాన్ నిధి పథకంసాయం పొందు తున్న రైతులు జాబిల్లోనమోదుకావడం లేదు. భూముల క్రయవిక్రయాలు ఏటా జరుగుతూనే ఉంటాయి. రాష్ట్రంలో ధరణి అమల్లోకి వచ్చితర్వాత అనేక మంది రైతుల భూముల్లో చేర్పులు,మార్పులు చోటు చేసుకున్నాయి. కొంత మందికిపట్టాలు రాగా, మరి కొంత మంది రైతులభూములు మిస్సింగ్, కొందరివి నిషేధిత జాబితాల్లో పడ్డాయి. అప్పటి నుంచి అధికారుల చుట్టూతిరిగినా.. మార్చే అధికారాలు లేకపో వడం తో అవిఅలాగే ఉండిపోయాయి. కొంత మంది రైతులుభూ మార్పిడి చేసుకున్నారు. వారి పేర్లు కూడాకిసాన్ సమ్మాన్ పథకంలో చేర్చడం లేదు.కేంద్ర ప్రభుత్వం అందించే కిసాన్ సమ్మాన్ నిధి పథకంపై అవగాహన లేకపోవడంతో చాలా మంది రైతులు పథకానికి దూరమ వుతున్నారు. కేంద్రప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు తమ వివరాలతో మీసేవ కేంద్రాల్లో నమోదు చేసుకో వాల్సి ఉంటుంది. ఆధార్, చరవాణి అనుసంధాని ంచపోవడం, ఒకటి కంటే ఎక్కువ ఫోన్ నెంబర్లులింకు చేసి ఉండటం, రద్దు చేసినఖాతాలను తొలగించక పోవడం, బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం లేకపోవడం, ఈకెవైసీ చేసుకోకపోవడంతో పెట్టుబడి సాయానికి దూరం అవుతున్నారు. పథకం ప్రారంభించిన రోజుల్లో జిల్లామొత్తంలో 128323మంది రైతులు పెట్టుబడిసాయం పొందేవారు. తాజాగా ఈ పథకం ద్వారాజిల్లాలో కేవలం 65329 మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. కిసాన్ సమ్మాన్ పకంలో చేర్చకపోవడంతో సాయం అందడం లేదు.కొత్తగా పాసుపుస్తకాలు అందిన వారి పేర్లుకిసాన్ సమ్మాన్ నిధి పథకంలో చేర్చే అవకాశం లేదు. 2019 కంటేముందు పట్టా భూములు ఉండి కేంప్రభ్రుత్వ నిబంధనల మేరకు అర్హులై ఉన్నప్రతి రైతుకు పెట్టుబడి సాయం పూర్తిస్థాయిలో అందకపోతుండడంతో నిత్యం యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక మంది రైతులు మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.గత ఆరు ఏళ్లుగా జిల్లాలో పీఎం కిసాన్ సమ్మన్ నిధి ఇలా జమ...యాదాద్రి భువనగిరి జిల్లాలో 2019 నుంచి ఇప్పటివరకు పీఎం కిసాన్ సమ్మాన్ నీది కింద రైతుల ఖాతాలో నిధులు జమ ఇలా జరిగాయి. మొదటివిడత 1,28,323 రైతులకు రూ.25.6646, రెండవ విడత 1,26,350 మంది రైతులకు రూ.25.27 మూడవవిడత 1,24,093మంది రైతులకు రూ. 24.8186, నాలుగవ విడత 1,21,710 మంది రైతులకు రూ.24.342, ఐదవవిడత1,21,144 ంది రైతులకు రూ.24.226, ఆరో విడత 1,19, 803 మంది రైతులకు రూ.23.9606, ఏడవ విడత 1,16,890 మంది ల కు రూ.23.378, ఎనిమిదవ విడత 1,15,583మంది రైతులకు రూ.23. 1166, తొమ్మిదవవిడత 1,14,648మంది రైతులకు రూ.22.9296, పదవ విడత 1,13,055 మంది రైతులకు రూ.22.611, పదకొండవ విడత 1,07,975 మంది రైతులకు 21.5995, పన్నెండవ విడత 98,716మంది రైతులకు రూ.19.7432, పదమూడవ విడత 91,086మంది రైతులకు రూ.18.2172, 14వ విడత 83,475 మంది రైతులకు రూ.16.695,పదిహేనవ విడత 83,362 మంది రైతులకు 11.809, పదహారవ విడత 64,803 మంది రూ.12.96, పదిహేడవ విడత లో 93020 పంది రైతులకు, 18వ విడత లో 87596 మంది రైతులకు,19 విడత లో కేవలం 65వేల 329 మంది రైతులకు మాత్రమే జమ అయ్యాయి. జిల్లాలో మొత్తం 245945 రైతుల కు రూ.395.39 కోట్ల నిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయి.సవా లక్ష కొర్రీల నిబంధనలు..పీఎం కిసాన్ సమ్మాన్ నీది నిధులను రైతుల ఖాతాలో జమ చేయడంలో స వా లక్ష కొర్రీల నిబంధనలను అమలు చేస్తున్నడంతో రైతులకుశాపంగా మారాయి. ఆధార్ కార్డుల, బ్యాంకు ఖాతాతోఅనుసంధానం చేయని రైతులకు ఈ పథకం వర్తించడం లేదు.ఆదాయపన్ను చెల్లించేవారు కూడా పథకం నుంచి లబ్ధిపొందలేకపోతున్నారు. 2019 తర్వాత వ్యవసాయ భూమిపట్టదారులకు పథకాన్ని అందడం లేదు. రేషన్ కార్డులో ఒక్కరికిమాత్రమే వర్తింపజేస్తున్నారు. చట్టసభ్యులకు, ప్రైవేటు రంగ సంస్థల్లో పెద్ద పోస్టుల్లో పనిచేసేఉద్యోగులను కూడా కిసాన్ సమ్మాన్ నిధికి పరిగణనలోకితీసుకోవడం లేదు.19 విడత నిధుల జమ ఇలా...యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 19 విడత 65329 మంది రైతులకు రూ. 2000 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి..

**మండలాల వారీగా 19 విడత పంపిణీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:**

అడగుదూరు మండలంలో 10,304 మంది రైతుల కు రూ.14,72,64,143, ఆలేరు మండ లంలో 10,664 మంది రైతులకు రూ.13,81, 52,645, అత్మకూర మండలంలో 13,104 మంది రైతులకురూ.19,00,30,577, గుండాల మండలంలో 13,93 మంది రైతులకు రూ.18,32,26,644, మోత్కుర్ మండలంలో 10,105 మంది రైతు లకు రూ.15,29,12,646, పోచంపల్లి మండలంలో 13,525 మంది రైతులకు రూ.18,17,60,613, భువనగిరి మండలంలో 16,59 మంది రైతులకు రూ.21,28,38,723, బీబీనగర్ మండలంలో 10,149 మంది రైతులకు రూ.11,30,87,977, చౌటుప్పల్ మండలంలో 14,559 మంది రైతులకు రూ.20,25,22,949, నారాయణపూర్ మండల ంలో 17,315 మంది రైతులకు గాను రూ.21,25,24,922,రామన్నపేట మండలంలో 16,761 మంది రైతులకు రూ.23,97,60,347, వలిగొండ మండలంలో 23,85 మంది రైతులకు గాను రూ.34,23,24,276, బొమ్మలరామారం మండలంలో 12,527 మంది రైతులకు గాను రూ.12,98,74,515, మోటకొండూర్ మండలంలో 10,925 మంది రైతులకు రూ.16,89,70,167, రాజాపేట మండలంలో 13,803 మంది రైతులకు రూ.18,44,09,854, తుర్కపల్లి మండలంలో 14,960 మంది రైతులకు రూ.13,71,09,460 యాదగిరిగుట్ట మండలంలో 10,337 మంది రైతులకు రూ.12,81,33,295 చొప్పున మొత్తం 2,33,422 మంది రైతులకురూ.3,06,48,09,753 లను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.ఈ పథకం అమలు ద్వారా జిల్లాలోని రైతులకు ఆర్థికంగా కొంత ఊరట లభించినప్పటికీ, ఇంకా పలు మండలాల్లో పెండింగ్ కేసులు ఉన్నట్లు సమాచారం. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయం చేసుకుని రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

# విపత్తుల నిర్వహణ అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద ఏర్పాటైన ఆపదమిత్ర వాలంటీర్లు, జిల్లా అధికారులతో చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వరదలు, తుఫాన్లు, భూకంపాలు, ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించినప్పుడు జాతీయ విపత్తు నిర్వహణ బృందం, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు అక్కడికి చేరుకునే లేపే సహాయకరంగా ఉండేందుకుగాను అన్ని జిల్లాలలో ఆపద మిత్రులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నల్గొండ జిల్లాలో ఆపద మిత్రుల నియామకం, శిక్షణ కార్యక్రమాలు,చేపట్టిన వివిధ రకాల అవగాహన కార్యక్రమాలపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ బృందానికి వివరించారు. అనంతరం నావల్ ప్రకాష్ మాట్లాడుతూ ఆపదమిత్రలు ప్రత్యేకంగా వారి గ్రామాల్లోనే కాకుండా దగ్గర్లోని గ్రామాల్లో సైతం విపత్తు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. మరోసారి జిల్లాలో ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణలో తనను తాను కాపాడుకుంటూనే ప్రజల ప్రాణాలు ఎలా కాపాడాలో నేర్చుకోవాలని, ఈ విషయాలను వాలంటీర్లు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. విపత్తుల నిర్వహణలో ఆయా ప్రభుత్వ శాఖల బాధ్యతలపై ఆయన మాట్లాడుతూ... ప్రతి శాఖ విపత్తుల నిర్వహణకు సంబంధించి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, నల్గొండ జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను ఈ నెలాఖరు లోగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఆమోదం పొందాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, అగ్నిమాపక, పోలీస్, తదితర శాఖలు వారి శాఖలకు సంబంధించి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారి వారి శాఖల భాగస్వాముల కు అవగాహన కల్పించాలని చెప్పారు. దేశవ్యాప్తంగా మొత్తం 750 జిల్లాలకు గాను, 700 జిల్లాలలో విపత్తు నిర్వహణ ప్రణాళికలు ఉన్నాయని, తక్కిన జిల్లాలు ఈనెలాఖరులోపు విపత్తు నిర్వహణ ప్రణాళికలు సమర్పించాల్సి ఉందని తెలిపారు. అంతేకాక విపత్తుల నిర్వహణకు సంబంధించి ఆపద మిత్రుల వివరాలన్నింటిని ఇండియన్ డిజాస్టర్ రిసోర్స్ నెట్వర్క్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని తెలిపారు. నల్గొండ జిల్లా ప్రకృతి వైపరీత్యాల పరిధిలో లేనప్పటికీ ఒకవేళ విపత్తులు సంభవిస్తే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వాటికి సంబంధించిన నియమాలను రూపొందించాలని చెప్పారు.ఆపద మిత్రులకు సంబంధించిన స్కిల్ మ్యాపింగ్ తయారు చేయాలని ,జిల్లా స్థాయిలో జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లా అత్యవసర ఆపరేషన్ కేంద్రాన్ని నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ అధికారి గౌతం మాట్లాడుతూ ప్రత్యేకించి విపత్తు నిర్వహణకై జిల్లా స్థాయిలో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, ఆపదమిత్ర కార్యకలాపాలను, విపత్తు నిర్వహణపై ఆయా శాఖల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ,రాష్ట్రస్థాయిలో విపత్తు నిర్వహణకు సంబంధించి ముఖ్యమైన జిల్లా అధికారులతో టెలిఫోన్ డైరెక్టరీని రూపొందిస్తున్నందున వివరాలను వెంటనే పంపించాలని, పాఠశాలలు, ఆసుపత్రుల భద్రతకు సంబంధించిన పాలసీలను ఆయా శాఖలు తప్పనిసరిగా అనుసరించాలని, త్వరలోనే నల్గొండ జిల్లాలో విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులకు ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఆపదమిత్రలు బాగా పనిచేస్తున్నారని ,వారికి మూడు విడతలలో శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చామని,విపత్తుల సమయంలో ఆపద మిత్రల సహకారం ఎంతో గొప్పదని ,జిల్లాకు సంబంధించిన విపత్తు నిర్వహణ ప్రణాళికను రెండు, మూడు వారాల్లో సమర్పిస్తామని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్, వసీం ఇక్బాల్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదేశ్ కుమార్ ,ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఆపదమిత్ర వాలంటీర్లు, తదితరులు హాజరయ్యారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ఎం .హనుమంతరావు

**భువనగిరి, జులై 6 ప్రభాతవార్త:**

రెవెన్యూ సదస్సు, భూభారతి, కొత్త రేషన్ కార్డులు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డిలు రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండల తాసిల్దార్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షి ంచారు. జిల్లాలో ఇప్పటి వరకు రెవెన్యూ సదస్సులో జిల్లాలో మొత్తము 17 మండలాల్లో 301 రెవెన్యూ గ్రామాల్లో 14,918 దరఖాస్తులు వచ్చాయని. వాటిలో 4203 దరఖాస్తులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని. 1819 దరఖాస్తులను డిస్పోజల్ కాగా, 361 దరఖాస్తులను అధికారులు అంగీకరించారు. ఈనెల 8వ తారీఖున విచారణ పూర్తి చేసి, జూలై 31 లోగా దరఖాస్తులపై పూర్తి విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూభారతి కింద 3129 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి, వీటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని తహసీల్దార్, ఆర్డీవోలను ఆదేశించారు. జిల్లాలో కొత్తగా 10690 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. మరో 651 దరఖాస్తులు విచారణ కొనసాగుతుందని ఈనెల 10వ తేదీ వరకు కొత్త రేషన్ కార్డులను పరిష్కరించాలని ఆగష్టు, 14 తేదీ వరకు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేయాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబంలో ఎవరైనా పెద్దలు చనిపోయిన పక్షంలో రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతుందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 626 దరఖాస్తులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ జూమ్ మీటింగ్లో రెవెన్యూ డివిజన్ అధికారులు,మండల తాసిల్దార్లు పాల్గొన్నారు.

# 2.8 లక్షల విలువగల 11 కేజీల గంజాయి సీజ్

ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.
గంజాయి సరఫరా, అమ్మకం, వినియోగం చట్టరీత్యా నేరము.
ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయి ని
రూపుమాపడం కోసం కృషి చేస్తున్నాం.
కె. నరసింహ ఐపిఎస్, ఎస్పీ ..



**సూర్యాపేట జులై 05 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కె. నరసింహ ఐపిఎస్, ఎస్పీ మాట్లాడుతు,కోదాడ పట్టణ పరిధిలోని దొరకుంట గ్రామ శివారులో ఇండస్ట్రియల్ ఏరియా లో ఐచర్ ట్రక్ షోరూమ్ వెనుకాల గల ఖాళి స్థలము లో గల పొదల వద్ద. ఒక వ్యక్తి గంజాయి డంపు చేసి విక్రయిస్తుండగా కోదాడ పోలీసులు చౌక చక్యంగా పట్టుకున్నారని . అతని విచారించగా ,మొదటి నిందితుడైన ఆదవ రాకేష్ ఇంటర్మీడియట్ చదివే సమయంలోనే తన స్నేహితుల ద్వారా గంజాయి సేవించడం అలవాటు చేసుకున్నాడు. ఇంటర్ అనంతరం వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువు మానివేసి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. 2023 వ సంవత్సరంలో కోదాడ రూరల్ పోలీస్ వారు ఇతని వద్ద గంజాయి పట్టుబడి చేసి కేసు నమోదు చేసి జైలుకు పంపించగా జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత కొద్ది రోజులు గంజాయి సేవించడం మానివేసినాడు. గత 10 రోజుల క్రితం కోదాడ రూరల్ పీస్ గంజాయి కేసులో వాయిదాకు హాజరుకావడానికి సూర్యాపేట కోర్టుకు వెళ్లగా అక్కడ కోర్టు వాయిదా గురించి ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చిన ఒక వ్యక్తి పరిచయమైనాడు. అతను కూడా గంజాయి కేసు వాయిదా గురించి వచ్చినాడని తెలుసుకున్న తర్వాత ఆదవ రాజేష్ తనకు గంజాయి తాగటానికి, అమ్మటానికి కావాలని అతనిని అడగగా అతను జూన్29 ఆదివారం రోజు ఒడిస్సా రాష్ట్రంలో కలిమెళ్ళలో శివ మందిర్ గుడి వద్దకు రమ్మని చెప్పినాడు. అతను చెప్పినట్లుగా తేదీ 28.06.2025 రోజు రాజేష్ ఒడిస్సా రాష్ట్రం లో అతను చెప్పిన అడ్రస్ కలిమెల శివ మందిర్ గుడి వద్దకు వెళ్ళి తేదీ. 29.06.2025 రోజు ఉదయం అతనిని కలిసి అతని వద్ద నుండి సుమారు 11 కేజీ ల గంజాయి 6 ప్యాకెట్లు ను రూ. 11000/ రూపాయలకు కొనుగోలు చేసుకొని అక్కడినుండి ఎవరికి దొరకకుండా వచ్చేందుకు లారీలలో మరియు బస్ లో తన మార్చుకుంటూ తేదీ 30.06.2025 రోజు దొరకుంట గ్రామానికి వచ్చి గంజాయి తన ఇంట్లో పెడితే తన అమ్మ తిడుతుందని మరియు పోలీసు వారు పట్టుకుంటారు అని అట్టి గంజాయిని దొరకుంట గ్రామ శివారులో గల ఇండస్ట్రియల్ ఏరియా కి వెళ్ళు దారిలో ఐచర్ ట్రాక్టర్ షోరూం వెనుక ఖాళీ స్థలంలో చెట్ల పొదల మధ్య దాచిపెట్టి లో వద్ద తరచూ గంజాయి కొనుగోలు చేసే రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ కు తేదీ. 02.07.2025 రోజు ఫోన్ చేసి గంజా తీసుకొని వచ్చిన విషయం చెప్పగా తేదీ. 04.07.2025 రోజు మధ్యాహ్నం సమయ ములో రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ మొదటి నిందితుడి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేయడానికి రాగా వారిద్దరూ కలిసి గంజాయి దాచిన చోటుకు వెళ్ళి ఆదవ రాకేష్ అట్టి గంజాయిలోనుండి సుమారు (01) కేజీ గంజాయిని వనపర్తి సాయి కుమార్ కు ఇవ్వగా అదే సమయంలో పోలీసు వారు వారిద్దరినీ పట్టుబడి చేసి మొదటి నిందితుడైన ఆదవ రాకేష్ వద్ద నుండి (05) ప్యాకెట్ల గంజాయి మొత్తం బరువు (09) కేజీలు (900) గ్రాములు, ఒక సెల్ ఫోన్ మరియు రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ వద్ద నుండి (925) గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యడం జరిగింది. ఇట్టి గంజాయి విలువ సుమారుగా రూ 2.80 లక్షలు వరకు ఉంటుంది. పైన తెలిపిన నేరస్తులను కోర్టు నందు హాజరు పర్చడం జరిగింది.ఇట్టి స్పెషల్ టాస్క్ లో బాగా పని చేసిన సీఐ జి.రజితా రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్,కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్, కరుణాకర్, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హోమ్ గార్డ్ మంజుల, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది జానీ, లక్ష్మయ్య లను, రూరల్ శిటీ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ ప్రవీణ్ లను ఎస్పీ అభినందించారు.

## డొంక విషయంలో వివాదం

### పెట్రోల్ పోసుకొని ఆందోళన

**చిలుకూరు జులై 5 ప్రభాతవార్త:** చిలుకూరు మండలంలోని జానకి నగర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా వివాదాస్పందంగా మారిన డొంక దారి భూమి సర్వే శనివారం రెండోసారి కూడా నిలిచిపోయింది డొంకదారిని సర్వే చేసేందుకు సర్వే అధికారులు ముందస్తుగా రైతులకు నోటీసులు జారీ చేశారు ఇరు వర్గాలకు చెందిన రైతులు సర్వేకు వచ్చారు కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు పోలీసు బందోబస్తుతో డొంక భూమిని సర్వే చేసేందుకు రెవెన్యూ సర్వే అధికారులు ఘటన స్థలం కు వచ్చారు సర్వేకు వచ్చిన అధికారులు ఇరు వర్గాల రైతులతో మాట్లాడారు ఒక వర్గం వారు ఇచ్చిన దరఖాస్తు మేరకు డొంక దారి ఒకటే చేస్తామని అంటే ఒప్పుకోమని గ్రామంలో ఆక్రమాలు ఇంకా ఉన్నాయని వాటిని కూడా దరఖాస్తుకు ఇచ్చామని మొత్తం ఒకసారి సర్వే చేయాలని సర్వే అధికారులతో వాగ్వివాదంతో దిగారు ఇరు వర్గాల రైతులతో అధికారులు చాలాసేపు చర్చలు జరిపినారు ఆ తరువాత ఇరు వర్గాల మధ్య సమన్వయ సర్వేను అధికారులు నిలిపివేశారు సర్వే చేసేందుకు ఇరు వర్గాల వారు సహకరిస్తేనే చేస్తామని లేకపోతే సాధ్యం కాదని సర్వే అధికారులు ఘటన స్థలం నుండి




వెళ్లిపోయారుపెట్రోల్ పోసుకొని ఆందోళన సర్వే అధికారులు వెళ్లిపోవడంతో ఘటన స్థలం నుండి రెవెన్యూ అధికారులు వెళ్లిపోయేందుకు సిద్ధం కాగా సర్వే చెయ్యకుండా ఇక్కడ నుండి వెళ్లిపోవడానికి వీలు లేదంటు ఒక వర్గం కు చెందిన బట్టు అమ్మునాయక్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆందోళన చేపట్టారు తమ వర్గం వారితో తాసిల్దార్ కార్ ముందు నిరసన తెలియజేశారు దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది దీంతో అధికారులు తిరిగి వెళ్లారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సురవి రాంబాబు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువకుమార్ డిఐఒ లు వంశీధ

## బైకు ను ఢీ కొట్టిన కారు

ప్రమాదంలో భార్య, భర్త, కొడుకు కు తీవ్రగాయాలు..

**హాలియా, ప్రభాతవార్త జులై 5:** నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామం వద్ద శనివారం బైకును కారు ఢీకొన్న ప్రమాదంలో భర్త, భార్య, కొడుకుకు తీవ్ర గాయాలు అయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు మెరుగైన వైద్య కోసం ఆంధ్ర ప్రాంతంలోని మాచర్లకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఆంధ్ర ప్రాంతంలోని గురజాల కు చెందిన మొరం నాగేశ్వరరావు భార్య పార్వతి అతని కుమారుడు అభిరామ్ లు కలిసి బైక్పై శనివారం తిరుమలగిరి సాగర్ మండలంలోని రంగుండ్ల గ్రామంలో జరిగిన ఫంక్షన్ కు వచ్చారు. అనంతరం బైక్ పై తిరిగి తమ స్వగ్రామానికి బయలుదేరారు మార్గమధ్యలోని కొత్తపల్లి గ్రామ సమీపంలోకి రాగానే హాలియా నుంచి నాగార్జునసాగర్ వైపు వెళ్లే కారు అతివేగంగా బైక్ ను ఢీ కొట్టింది. ప్రమాదంలో మోరో నాగేశ్వరావుకు ఆయన భార్య పార్వతి 18 నెలల కుమారుడు అభిరామ్ లు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ లు సంఘటన స్థలం చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో నాగార్జున సాగర్ కమల ఏరియా హాస్పిటల్ తరలించారు. మెరుగైన వైద్యం కోసం వారిని అనంతరం మాచర్లకు తరలించారు. గాయపడిన వారి బంధువులు లక్ష్మీకాంత్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.









## నేరాలు-దారుణాలు

## చెరువులో పడి వృద్ధుడు మృతి

*బీబీనగర్, జులై 5 ప్రభాతవార్త:* చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ మండలం అవుషాపూర్ గ్రామానికి చెందిన బొంకేంపల్లి సాయిలు(70) భిక్షాటన చేసుకుంటూ శనివారం ఉదయం 7 గంటల సమయంలో బీబీనగర్ పెద్ద చెరువు వద్ద బట్టలు ఉతికి స్నానం కోసం చెరువులోకి దిగగా ప్రమాదవశాత్తు జారి నీటిలో పడి చనిపోయినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు బొంకేంపల్లి జగన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

*భువనగిరి రూరల్ జులై 05 ప్రభాతవార్త:* ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన పట్టణ కేంద్రంలోని నల్గొండ రోడ్డులో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ముగ్గంపల్లికి చెందిన సిలివేరు సత్యనారాయణ భార్య మల్లమ్మ తో కలిసి బజాజ్ టీవీఎస్ మోటార్ సైకిల్ పై బస్టాండ్ నుండి నల్గొండ బైపాస్ కు వెళుతుండగా ఎదురుగా వస్తున్న నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో మల్లమ్మ అక్కడికక్కడే మృతి చెందగా గాయపడ్డ సత్యనారాయణను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆమె మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉచిత రేబిస్ వ్యాధి నివారణ టీకా శిబిరం

**చిట్యాల, జులై 5, ప్రభాతవార్త** జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులను రేబిస్, బ్రూసెలోసిస్, ఏవీయన్, కోవిడ్ 19 గా అంటారని మండల పశు వైద్యాధికారి డాక్టర్ వి అభినవ్ తెలిపారు. సోమవారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా స్థానిక పశు వైద్య కేంద్రంలో పెంపుడు జంతువులకు ఉచిత రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పెంపుడు జంతువుల యజమానులు, పశు ప్రేమికులు ఈ అవకాశం వినియోగించుకుని ప్రమాదకర రేబిస్ వ్యాధి రహిత సమాజం కోసం ప్రయత్నం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త మా కుటుంబ సభ్యులే

భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి
నలమాద ఉత్తంకుమార్ రెడ్డి.

**మఠంపల్లి, నకిరేకల్, జులై 05 ప్రభాతవార్త:** శుక్రవారం రాత్రి లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై తిరిగి వస్తుండగా కట్టంగూరు మండలం పామన గుండ్ల గ్రామ హైవేపై రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మఠంపల్లి మండలం చెన్నై పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుర్రి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శనివారం ఉదయం రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుర్రి శ్రీనివాస్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు తక్షణ సహాయం కింద పది లక్షల రూపాయలు అందజేసి వారి పిల్లల విద్య కోసం భార్యకు ఉద్యోగ అవకాశం కోసం ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలు చురుకుగా పనిచేస్తూ నిత్యం పార్టీ కార్యక్రమాలలో పాల్గొని గురు శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని తెలియడంతో చెన్నై పాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఆయన వెంట ప్రజా గాయని వేముల పుష్పక్క మఠంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖ్య మంజు నాయక్ కరెం భీముడు నాయక్ తన్నీరు మల్లికార్జున్ తదితరులు ఉన్నారు



## డైరీ ఫార్మ్స్ ను అభివృద్ధి చేసుకోవాలి



కోదాడ, జులై 5 ,ప్రభాతవార్త:

సహకార సంఘాలు అందిస్తున్న రుణాలను వినియోగించుకొని డైరీ ఫార్మ్స్ ను అభివృద్ధి చేసుకోవాలని మండల పరిధిలోని ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నర్సాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంఘ పరిధిలోని సభ్యులకు గొర్రెల పెంపకం కోసం మంజూరైన రూ 10 లక్షల రుణాలకు సంబంధించిన చెక్కులను శనివారం సంఘ కార్యాలయంలో సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యులు సంఘం మంజూరు చేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని డైరీ ఫార్మ్స్ ను అభివృద్ధి చేసుకోవాలన్నారు అదేవిధంగా తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు వల్లపు సుదర్శన్ ,సూరపల్లి మంగమ్మ, అన్నం రవీందర్ రెడ్డి , వెల్లమ్మ ,గుగులోతు రవి, వాంకుడోత్ సైదా, సంఘ కార్యదర్శి ,సంఘ రైతులు పాల్గొన్నారు.

## గ్యాస్ రాయితీకై ఎదురుచూపులు

నడిగూడెం, జులై 5, ప్రభాతవార్త:

మహాలక్ష్మి పథకంలో భాగంగా వంట గ్యాస్ వినియోగదారులకు ఆరుమాసాలుగా గ్యాస్ రాయితీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పథకం కింద 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నారు. పథకం ప్రారంభ సమయంలో రాయితీ పైకం ఖాతాల్లో జమ అయినప్పటికీ ఆ తర్వాత ఆరు మాసాలుగా రాయితీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో4,10,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రజా పాలనలో 3,26,363 దరఖాస్తులు వచ్చాయి. 1,62,718 మంది అర్హులను గుర్తించారు. ఇప్పటివరకు 4,61,714 గ్యాస్ సిలిండర్లు తీసుకున్నారు. ఎందుకు సబ్సిడీ 13.24 కోట్లు. పథకం ప్రారంభించిన సమయంలో గ్యాస్ సిలిండర్ ధర 874 రూపాయలు లబ్ధిదారులు చెల్లిస్తే రాష్ట్ర ప్రభుత్వము 500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తుంది. ప్రభుత్వం కూడా 47 రూపాయలు రాయితీ కింద ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ క్రమంలో ఒక సిలిండర్ 326 రూపాయలకే లబ్ధిదారులకు అందుతుంది. గ్యాస్ రాయితీ వెంటనే ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి జాతర



మునగాల జులై 5 ప్రభాతవార్త

మునగాల మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి జాతర శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మత్స్య సహకార సంఘ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల ను ఎత్తుకొని ముదిరాజ్ కులస్తులు గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకము చేసి భక్తులు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజాలలో మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతకాయల .ఉపేందర్ సంఘం అధ్యక్షులు పిట్టల. శీను కార్యదర్శి వేట. శివాజీ కంటు. శీను, చింతకాయల సైదులు ,చింతకాయల నాగరాజు ,చింతకాయల రమేష్, మామిడి. రామయ్య కార్యవర్గ మత్స్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ సీట్లు...



.కోదాడ, జులై 5, ప్రభాతవార్త:

స్థానిక పి ఎం శ్రీ జెడ్పి బాయ్స్ హై స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిబుల్ ఐటీ, బాసరలో సీట్లు సాధించిన సందర్భంగా శనివారం పాఠశాల ప్రాంగణంలో మండల విద్యా శాఖాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, విద్యార్థులను శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించి అభినందించారు. జిల్లాలో ఒకే పాఠశాల నుండి ఇద్దరికీ ట్రిబుల్ ఐటీ సీటు రావటం గర్వకారణం అన్నారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో జిల్లా టాపర్ గా ప్రతిభ కనబరిచి, తాళ్లూరి రేఖ శ్రీ, కె.నరేంద్ర విద్యార్థులు ట్రిబుల్ ఐటీ బాసరలో సీట్లు సాధించడం అభినందనీయమన్నారు .లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరచడానికి కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో పాఠశాల విద్యా సంబంధమైన విజయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, పాండురంగ చారి, ఖాజామియా, వేణు, దేవరాజ్, బ్రహ్మానందం, జానకిరామ్, బడుగుల సైదులు పాల్గొని విద్యార్థులను అభినందించినారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం.



కోదాడ, జులై 5, ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక లోకం జులై 9న సమ్మెకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గనుపుల ముత్యాలు కార్మికులకు పిలుపునిచ్చారు స్థానిక కూరగాయల మార్కెట్లో జరిగిన మార్కెట్ హమాలి వర్కర్స్ యూనియన్, సిఐటియు అనుబంధం సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ అనుకూల విధానాలు కార్మికులకు నష్టం చేసే కార్మిక లేబర్ కోర్టులు తీసుకొచ్చిన నేపథ్యంలో కార్మికుల స్థితిగతులు నానాటికి దిగజారు తున్నాయన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయక, ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగం తీవ్రంగా పెరిగిపోతుందని, దీనికి తోడు కేంద్ర ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను నిట్ట నిలువునా కార్పోరేట్ శక్తులకు అమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుందని వారు ఆరోపించారు. దేశంలో సంవత్సరన్నర పాటు రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి చట్టాలను వెనక్కి తీసుకున్న చరిత్ర నరేంద్ర మోడీ మర్చిపోయారన్నారు. దేశంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జులై 9న జరుగు సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని పెద్ద ఎత్తున జరగబోతున్న ర్యాలీ ,సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ నాయకులు దాసరి శ్రీనివాస్. ఏసోబు. బి శ్రీనివాస్. తిరపయ్య. వెంకన్న. రాంబాబు. వీరభద్రం. ఉపేందర్. సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నాయకుల సంతాపం

నడిగూడెం, జులై 5, ప్రభాతవార్త:

మండలం లోని రామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు తిప్పి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందారు. మృతి తీరని లోటు అన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి , ఉపాధ్యక్షులు అలవాల రామారావు,సింగల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్న కోటిరెడ్డి , మారిశెట్టి నరసింహారావు, ఏనుగుల వీరాంజనేయులు, ఏసయ్య, నేలమరీ వెంకటమ్మ వెంకన్న, వివిధ ప్రజాప్రతినిధులు ఆయన మృతికి సంతాపం తెలిపి నివాళులర్పించారు.




## ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన నాజ్మీన్

నడిగూడెం, జులై 5, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన షేక్ నాజ్మీన్ బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్ నిలిచారు. ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించడం పట్ల బాలికను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని అందించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.



## ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం, జులై 5, ప్రభాతవార్త:

స్థానికంగా శనివారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. సంస్థ గత నిర్మాణంలో భాగంగా సమావేశం నిర్వహించి మండల ఎంఆర్పిఎస్, ఎమ్మెస్ పి కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఆ సంఘాల ఇన్చార్జిలు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎలమర్తి రాము మాదిగ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్, ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మొలుగూరి సైదులు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడిగా మిట్టగనుపుల మోషే ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ కుమార్, కొండపల్లి సూరి, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బాల కార్మికుల గుర్తింపు

నడిగూడెం, జులై 5, ప్రభాతవార్త:

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలు చేపట్టారు. బాల కార్మికులను బడిబాట పట్టించేందుకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం జిల్లాలో కొనసాగుతుంది. ఈ నెల 1 న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. జులై 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తిస్తారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను వివిధ పనులకు పంపిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా వివిధ పనులకు పంపించక తప్పడం లేదు. ప్రభుత్వం మాత్రం బాల కార్మికులందరినీ బడిబాట పట్టించాలని ఆదేశించింది. ఈ క్రమంలో జిల్లాలో ప్రత్యేక బృందాలు బాల కార్మికులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. నీలా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, కార్మిక శాఖల తో పాటు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉద్యోగులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి బడి మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తిస్తున్నారు. రైల్వే స్టేషన్లు, హోటల్స్, ఆటోమొబైల్స్, మెకానిక్ షెడ్లు, కర్మాగారాలు, ఇటుక బట్టీలు, వ్యవసాయ క్షేత్రాల్లో ప్రమాదకరమైన పని ప్రదేశాలలో పనులు చేస్తున్న బాల కార్మికులను గుర్తిస్తున్నారు.

పనుల్లో పెట్టుకున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోనున్నారు. గుర్తించిన వారిలో 14 సంవత్సరాల లోపు పిల్లలు బాల కార్మికులుగా పనులు చేస్తుంటే బాధ్యులపై కార్మిక శాఖ బాండెడ్ లేబర్ చట్టం, 15 నుండి 18 సంవత్సరాల లోపు వారు ఉంటే ప్రొబేషన్ ఆఫ్ చైల్డ్ లేబర్ చట్టం ప్రకారం పోలీసులు కేసులు నమోదు చేస్తారు. ప్రతి సంవత్సరము ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ పేరిట గుర్తించిన బాలల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ప్రతి సంవత్సరము జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ నిర్వహించగా జులై 1 నుంచి 31 వరకు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి

*బీబీనగర్, జూలై 5 ప్రభాతవార్త:*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను బీబీనగర్ మండలంలో జయప్రదం చేయాలని ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గాడి శ్రీనివాస్, కందాడి దేవేందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో 11 సంవత్సరాలకు పైగా పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువజనులు, విద్యార్థులు, వృత్తిదారుల సమస్యలను పరిష్కరించకపోగా వీరిపై నిత్యావసర వస్తువుల ధరలు పెంచి మరిన్ని భారాలను మోపిందని అన్నారు. దేశంలో కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడుదారులకు, ధనవంతులకు రాయితీలు ఇస్తూ వారికే మరిన్ని లాభాలు చేకూర్చే విధంగా విధానాలను రూపొందిస్తున్నదని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చేసి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు విధివిధానాలను తయారు చేసిందని అన్నారు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినటువంటి బిజెపి ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను ఊడపీ కుతుందని, అనేక పరిశ్రమల్ని మూసేస్తుందని అన్నారు. అంబానీ, ఆదానీ లకు దేశ సంపదను దోచిపెడుతుందని తెలిపారు. పైగా కలిసి ఉన్న శ్రమజీవులను మతం పేరుతో, కులం పేరుతో, ప్రాంతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. మహిళల పైన, దళితుల పైన, గిరిజనుల పైన, మైనార్టీల పైన దాడులు నిత్య కృత్యమయ్యాయని అన్నారు. అందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మండలంలోని అన్ని పరిశ్రమలు స్వచ్ఛందంగా మూసేసి నిరసన తెలుపాలన్నారు. గ్రామాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు నిరసన తెలిపి మండల కేంద్రంలో జరుగు ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, కీమా, నోముల బస్వారెడ్డి, బానోతు రవి, రాములు, బానోత్ శంకర్, పర్వతం పాండు, కుమార్, జంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో కార్మికుల బ్రతుకులు అస్తవ్యస్తం

*భువనగిరి రూరల్ జూలై 5 ప్రభాతవార్త*

:మోడీ పదేళ్ల పాలనలో దేశంలో కార్మికుల బ్రతుకులు అస్తవ్యస్థంగా మారాయని, జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో సకల జనులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజాసంఘాల నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల కార్మికులను మోసం చేస్తూ బడా కార్పొరేట్ సంస్థలకు పచ్చ కార్పెట్ పరిచారని, నూతన చట్టాల పేరుతో వ్యవసాయాన్ని, విద్యా వ్యవస్థను, రక్షణ లేకుండా మహిళలకు చేస్తున్న మోసాలపై జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో ప్రజలు వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు, కేవీపీస్ జిల్లా అధ్యక్ష దుబ్బ లింగం, అన్నంపట్ల కృష్ణ, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి తదితరులుపాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం

*బీబీనగర్, జులై 5 ప్రభాతవార్త*




:ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈనెల 7న ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, సీనియర్ నాయకులు సోమారం శంకర్ మాదిగ లు అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగ్ రావు మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 7 1994 ఈదుముడి గ్రామంలో మొదలైన ఉద్యమం నేటికి 31 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మొగిలిపాక సత్తయ్య మాదిగ, సీనియర్ నాయకులు గోసుకొండ సంజీవ రావు మాదిగ, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల అమరేందర్ మాదిగ, నాయకులు మద్దూరి జంగయ్య మాదిగ, దేవరకొండ శ్రీనివాస్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు గోసుకొండ మహేష్ మాదిగ, మునిగళ్ళ కృష్ణ మాదిగ, దేవరకొండ రమేష్ మాదిగ, నాగరాజు, పొట్ట వెంకటేష్, మీసాల మధు, మునిగళ్ళ గంగయ్య, నీరుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శిబిరం ప్రజాసేవలో రోటరీ క్లబ్ ముఖ్య పాత్ర పోషిస్తుంది

*భువనగిరి రూరల్ జులై 5 ప్రభాతవార్త*



: ప్రజా సేవలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను గ్రామాలకు సైతం విస్తరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ వారు ఉచిత మేఘ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హనుమంతరావు హాజరై రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. యశోద హాస్పిటల్ కు చెందిన పదిమంది వైద్యుల బృందం కలెక్టరేట్ సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు ఏ వృత్తిలో ఉన్న ఆరోగ్య పరిరక్షణ అనేది ముఖ్యమని, కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ అధ్యక్షులు పలువుల నాగేశ్వరరావును అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ తరుపున మరెన్నో ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లు వీరారెడ్డి, భాస్కరరావు, డిఆర్ డిఓ నాగిరెడ్డి, డిఎంహెచ్ఓ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ, రోటరీ 3150 గవర్నర్ నామిని హరిహర ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్, శెట్టి బాలయ్య యాదవ్, ప్రకాష్ రెడ్డి, ఎంపల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింగరావు, మాజీ కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, రోటరీ సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.







# హైకోర్టు న్యాయమూర్తి కలిసిన నాయకులు

*బీబీనగర్, జూలై 5 ప్రభాతవార్త:*



హైకోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితులైన వాకిటి రామకృష్ణారెడ్డి ని పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి లు శనివారం ఆయన నివాస గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి బొకే ను అందజేసి స్వీట్లు తినిపించారు. బీబీనగర్ మండల కొండమడుగు గ్రామానికి చెందిన వాకిటి రామకృష్ణారెడ్డి ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల తమకు ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

# ముగిసిన వారాహి నవరాత్రోత్సవాలు

*సూర్యాపేట జూలై 05 ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన వారాహి నవరాత్రోత్సవాలు శుక్రవారం రాత్రితో ముగిసినట్లు దేవాలయ అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ తెలిపారు. జూన్ 26 నుంచి ఈ నెల 4 వరకు ప్రతి రోజు అమ్మవారికి అభిషేకం, మహిళా భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించామన్నారు. శుక్రవారం సాయంత్రం వారహి హోమం నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామన్నారు. హైద్రాబాద్, విజయవాడ, ఖమ్మం, వైరా, మిర్యాలగూడ, నల్లగొండతో పాటు దూర ప్రాంతాల నుంచి ఉత్సవాలకు భక్తులు హాజరైనట్లు తెలిపారు. నవరాత్రోత్సవాల నిర్వాహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కుంభం శ్రీనివాస్‌రెడ్డి సేవలు అభినందనీయం

*గట్టుప్పల్,5జూలై,(ప్రభాతవార్త):*
మండలంలోని అంతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని సోమరాజుగూడ శ్రీ సోమేశ్వర ఆలయాన్ని దేవాలయ నిర్మాణ దాత కుంభం శ్రీనివాస్‌రెడ్డి శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.దేవాలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు.విదేశాల్లో స్థిరపడినప్పటికీ తన స్వగ్రామంపట్ల ఎనలేని ప్రేమతో దేవాలయ అభివృద్ధికి ముందుకొచ్చిన ఆయన సేవలు ప్రశంసనీయమని గ్రామస్తులు అన్నారు..ఆలయ అభివృద్ధిలో కీలకపాత్రపోషించిన నిర్మాణదాత కుంభం శ్రీనివాస్‌రెడ్డిని దేవాలయ అధ్యక్షుడు అయితగోని భుజంగం,ఉపాధ్యక్షుడు వీరమల్ల అశోక్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు.కుంభం శ్రీనివాస్‌రెడ్డి సేవాదృక్పదంతో ఆలయ నిర్మాణానికి సహకారం అందించడమే కాకుండా గతంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాలునికి ఆపరేషన్ ఖర్చులు భరించడానికి ముందుకొచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,యువత మహిళలు ఆయన సేవలను కొనియాడుతూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ


కార్యక్రమంలో నల్లగొండ జిల్లా టియుడబ్ల్యూజె(ఐజెయు) అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,రాసమల్ల వెంకటరెడ్డి,పునపాటి శంకరప్ప,ఔరోజు నరసింహ,బి.శంకర్,జంపాల లింగయ్య,గూడపు జలంధర్,మాతంగి నరేందర్,మాతంగి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్‌పై కేంద్ర బృందం తనిఖీ

*గట్టుప్పల్,5జూలై,(ప్రభాతవార్త):*
గట్టుప్పల్ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం నియమించిన తనిఖీ బృందం శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది.తనిఖీ సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్లు,సామూహిక ఇంకుడు గుంతలు, ప్రభుత్వ కార్యాలయాల పారిశుద్ధ్య నిర్వహణ,కంపోస్టు నిర్వహణ తదితర అంశాలను పరిశీలించిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ



సిబ్బంది,గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని తమ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.గ్రామస్తుల అవగాహన,పాలనలో భాగస్వామ్యానికి వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి టి.అశోక్‌రెడ్డి,ఎస్‌బిఎం కోఆర్డినేటర్ కాజామొయి నొద్దీన్,ఎంపిడివో జ.మాధవరెడ్డి,సాంకేతిక సహాయకులు ఏ.వెంకన్న,పంచాయతీ కార్యదర్శి ఎండి.షఫీ,తెరటుపల్లి పంచాయతీ కార్యదర్శి కె.శివగౌడ్,ఫీల్డ్‌అసిస్టెంట్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి మృతి

*మర్రిగూడ,5జూలై,(ప్రభాతవార్త):*



మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామం రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొప్పోలు సుధాకర్‌రెడ్డి (77)శనివారం మృతి చెందారు.ఈయన ఉపాధ్యాయుడుగా మునుగోడు,నాంపల్లి,మర్రిగూడ, పలు మండలాల్లోని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.గత కొన్ని రోజులగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు.ఆయన కుటుంబ సభ్యులు,సమీప బంధువులు,సహచరులు ఎరుగండ్లపల్లి సొంతగ్రహంలో ఆయన మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి,నివాళులర్పించారు.శనివారం సాయంత్రం సుధాకర్‌రెడ్డి సొంత పొలంలో గ్రామస్తులు,సమీప బంధువులు,అనుచరులు,మిత్రుల సమక్షంలో అంత్యక్రియలను నిర్వహించారు.ఆయనకు భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు.

## పేద ప్రజా కళాకారులను పింఛన్ ఇచ్చి ఆదుకోవాలి



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 (ప్రభాతవార్త*
కళ కళ కోసం కాదు ప్రజల కోసం అంటూ ప్రజా కళలతో పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యం చేసి నేడు దీనావస్థలో ఉన్న పేద, గ్రామీణ కళాకా రులను ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని పలువురు ప్రజా కళాకారులు అన్నారు. శనివారం నియోజకవర్గానికి చెందిన జా నపద సకల కళల పరిరక్షణ జెఏసి ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, రవీంద్రభారతి డైరెక్టర్ మామిడి హరికృష్ణలకు వినతిపత్రం సమర్పించారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద కళాకారులకు పింఛన్లు మంజూరు చేయాలని, అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. అలాగే తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచారం చేసే కార్యక్రమాలలో పేద కళాకారులు దరికీ అవకాశం కల్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ దేశ్‌పాండే,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యరగాని రామస్వామిగౌడ్,దొంతగాని సత్యనారా యణ, దొంతగాని వెంకటేశ్వ ర్లు,మోర్తాల సీతారాంరెడ్డి,యరగాని పూర్ణ, జగన్నా థరెడ్డి, చెలీనమ్మ,యరగాని గురవయ్య,టి.భిక్షం, ఈశ్వరమ్మ, బెజవాడ నాగమణి,పుల్లయ్య,కప్పల లక్ష్మయ్య, గాలి హుస్సేన్, పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో బర్రె మృతి

*తుర్కపల్లి, జూన్ 5 (ప్రభాతవార్త*
కరెంటు షాక్ తో బర్రె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోడుసు వెంకటయ్య కు చెందిన బర్రె బాయి పక్కన మేస్తున్న సమయంలో అతని వ్యవసాయ బోరుబావికి వెళ్లిన కరెంటు ఎల్ టి లైన్ తెగిపోయి షాట్ సర్క్యూట్ అయి పక్కనే మేస్తున్న బర్రెపై పడి కరెంటు షాక్ తో అక్కడక్కడే మృతి చెందింది. సుమారు 1,30,000 విలువ గల బర్రె మృతి చెందడంతో బాధిత రైతు కుటుంబాన్ని కరెంటు అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు

## మొహరం పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్



*యాదగిరిగుట్ట, జూలై 05 (ప్రభాతవార్త*
యాదగిరిగుట్ట పట్టణంలో మొహరం పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన పిరీలు( సవారీలు)కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొహరం పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా దట్టీలను ఊరేగింపు గా తీసుకొని వెళ్లి పిరీలు( సవార్లకు), సమర్పించారు, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేత

*హుజూర్ నగర్ టౌన్, జూలై 5, (ప్రభాతవార్త :*
పేదల వైద్య ఖర్చుల ఆర్థిక సమస్య లను తీర్చే ఆపన్న హస్తం ముఖ్యమం త్రి సహాయ పథకం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జు నరావు అన్నారు. శనివారం పట్టణ కార్యాలయంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మాధవరాయనిగూడెం చెందిన చింత లచెరువు లావణ్య కు రూ 52,500, శివకృష్ణ కు రూ 80, 000, మోదాల రవితకు రూ 60, 000, చింతలచెరువు లింగయ్య లకు రూ 60,000 లు మొత్తం గా రూ 2 లక్షల 52,500 లు అందచేశారు. పేద కుటుంబాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయంతో సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం తో పాటు, అనేక సంక్షేమ పథకాలు అందజేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలోమోదాల సైదులు, నందిగా మ శ్రీనివాస్, మోదాల వెంకన్న, వ చప్పిడి సావిత్రి, మేకల సైదులు, సంజీవరావు, అనిఫ్, పాల్గొన్నారు


# మునుగోడు వార్త

## ఘనంగా పీర్లపండుగ



*గట్టుప్పల్,5జూలై,(ప్రభాతవార్త):*
గట్టుప్పల్ మండల కేంద్రంలో పీర్ల పండుగను కుల మత బేధాలు లేకుండా గ్రామస్తులందరూ ఐకమత్యంగా ఆనందంగా నిర్వహించారు.గ్రామంలోని వీధుల్లో పీర్లను ఇంటింటికీ తిప్పుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.శాంతి సమైక్యత,స్నేహభావానికి నిదర్శనంగా ఈ ఉత్సవం గ్రామప్రజలను ఏకతాటిపైకి తెచ్చింది.ఈ ఉత్సవంలో ఎండి మదర్,ఎండి.పాషా,ఎండి.ఇక్బాల్,ఎండి.ఖలీల్,ఎండి.అబ్బాస్,ఎండి.ఖదీర్, ఎరుకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.పండుగ సందర్భంగా యువత ఉత్సాహంగా పాల్గొని సాంప్రదాయ కళలతో అలరించారు.గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామంలో సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



*చండూరు రూరల్,5జూలై,(ప్రభాతవార్త):*
మండలంలోగల దోనిపాముల గ్రామంలో సిసి రోడ్డు పనులకు శనివారం గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులు 16లక్షల రూపాయలతో గ్రామాభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణ పనులు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ చండూరు మండల అధ్యక్షులు సోమ లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడసనబోయిన యాదయ్య,మానుక శ్రీధర్‌రెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సరిపడా యూరియా అందుబాటులో ఉంది

*చండూరు,5జూలై,(ప్రభాతవార్త):*



చండూరు మండలంలో ఎలాంటి యూరియా కొరతలేదని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మండల వ్యవసాయ అధికారి వి.చంద్రిక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.యూరియా నిల్వలు పిఏసిఎస్‌నందు 20115 మెట్రిక్ టన్నులు, ఎన్‌డిసిఎంఎస్ 72.09మెట్రిక్ టన్స్,ఎఆర్ఎస్‌కె 68.31 మెట్రిక్ టన్స్,ప్రైవేట్ డీలర్స్‌దగ్గర 322.56 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు.

## బాసర ఐఐటికి ఎంపికైన జెడ్పీ విద్యార్థిని స్పందన

*కొండమల్లేపల్లి,5జూలై,(ప్రభాతవార్త):*



2025 పదవ తరగతి ఫలితాల్లో 561 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొద్దుపల్లి స్పందన బాసర ఐఐటికి ఎంపికైంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆర్.నాగేశ్వర్‌రావు,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు స్పందనను అభినందించారు.స్పందన మాట్లాడుతూ జీవితంలో ఐఏఎస్ సాధించడమే లక్ష్యం అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేయాలి

**సీజనల్ వ్యాధులను నివారించాలి ...!!**

**పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ....!**



**ప్రభాతవార్త నకిరేకల్ జులై 5** ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నకిరేకల్ పట్టణ కేంద్రంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో జరిగింది, ఈ సమావేశంలో పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీ నారాయణ పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభ మైందని, సీజనల్ వ్యాధులు ప్రబలి గ్రామాలు దళిత వాడల ప్రజలు తీవ్ర విష జ్వరాలు, డెంగ్యూ,మలేరియా ,రోగాలతో పేద ప్రజలు గోస పడుతున్నారనీ అన్నారు ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు లేవని. ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. టెండర్ల ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో రోగులకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని గుండె బ్రెయిన్ లివర్ కిడ్నీ లంగ్స్ లాంటి తదితర జబ్బులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ హాస్పిటల్స్ లో సరైన వైద్యం అందగా సాధారణ ప్రజలు సైతం ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటున్నారని, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ సెంటర్స్ విచ్చలవిడి దోపిడీకి పాల్పడు తున్నాయని, వీటిని నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం రావడంతో విష సర్పాలు సంచరిస్తాయని, పాము కాటుకు, కుక్క కాటుకు గురైన వారికి తక్షణమే వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సు, తదితర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, నకిరేకల్ పట్టణ కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బీవీ చారి, ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, సహాయ కార్యదర్శి బండారు వెంకన్న, సభ్యులు గంగరబోయిన ఆంజనేయులు, నరసయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

**మరణానంతర నేత్రదానానికి సహకరిస్తున్న ప్రజలు**




**ప్రభాతవార్త నకిరేకల్ జులై 5** ఒకరి మరణానంతర నేత్రదానం ద్వారా ఇద్దరు కార్నియల్ అంధులకు కంటి చూపు వస్తుందనే విషయం మనందరికీ తెలిసినదే. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా "ఐ డొనేషన్ సెంటర్" ను ఏర్పాటు చేసి, గడిచిన 8 నెలల కాలంలో 141 దాతల నుండి సేకరించిన కార్నియాల ద్వారా అంధులకు కంటిచూపును అందించి వారి కుటుంబాలలో వెలుగులు నింపామని ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ తెలిపారు శుక్రవారం రాత్రి నకిరేకల్ పట్టణంలో నేత్రదానం సందర్భంగా ఆయన మాట్లాడారు,నకిరేకల్ పట్టణానికి చెందిన పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి కందుల సోమయ్య గారి శ్రీమతి నక్కుబాయమ్మ శుక్రవారం సాయంత్రం 6.45 స్వర్గస్తులైనారు,నేత్రదానం చేయాలని కుటుంబ సభ్యులను నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరగా వీరి కుటుంబ సభ్యుల అనుమతి తో శుక్రవారం రాత్రి 11:45 కు ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ ఐ బ్యాంకు టెక్నీషియన్ జానీచే నేత్రదాన సేకరణ జరిగింది, కుటుంబ సభ్యులు అనుమతితో రాత్రి 11.45 గంటలకు, ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ బచ్చలకూర జానీచే నకిరేకల్ లో 142వ నేత్రదాన సేకరణ జరిగింది.కుటుంబమంతా తీవ్రమైన దుఃఖసాగరంలో మునిగి ఉన్నప్పటికీ అంతులేని విషాద ఛాయలు ఉన్నప్పటికీ వీరి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి నేత్రదానం చేయించడం వీరి గొప్ప మనసుకు నిదర్శనమని నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రేపాల సతీష్ తెలిపారు మరణానంతరం 6 నుండి 8 గంటల లోగా, బాడీ ఫ్రీజర్ బాక్స్ లో ఉంటే 12 నుంచి 15 గంటల లోగా నేత్రదానం చేయించవలెనని చెప్పారు.ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు, నేత్రదానం వారి కుటుంబ సభ్యులకు సర్టిఫికెట్ ను అందజేశారు, ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి నకిరేకల్ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం చైర్మన్ ఎన్ రామ్మోహన్ రావు.. నకిరేకల్ లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎన్ సూర్య చంద్రరావు గాట్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ శివకోటి ఆంజనేయులు గుప్తా పాల్గొన్నారు,




## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ర్యాలీ

**చిట్యాల, జులై 5, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న జరిపే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపిన సైకిల్ మోటార్ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ,కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆందోళన, పోరాటం చేస్తుంటే, ఉన్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు కు ఎనిమిది గంటల పని విధానాన్నికాదని,12 గంటల పని తీసుకు వస్తూ పెట్టుబడిదారులకు, బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య,వివిధ యూనియన్ల నాయకులు నాగయ్య, ఏర్పుల మారయ్య, తిరుపతి,ఏనుగు వెంకట్ రెడ్డి, రుద్రవరం నర్సింహా, గుడిసె లక్ష్మీ నారాయణ, కోనేటి రాములు,రూపని ఇద్దయ్య,యం డి అజీజ్, కృష్ణ,జడల నర్సింహా, పంది నరేష్, నెలికంటి నర్సింహా,శంభయ్య, వెంకట్రామయ్య, కడగంచి అండాలు, గుడిసె లక్ష్మీ నారాయణ,బద్దుల రమేష్, బొడ్డు బాబురావు,లింగస్వామి, శంకర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యం వెదజల్లుతున్న కంపెనీల పై చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, జులై 5, ప్రభాతవార్త**



కాలుష్యం వెదజల్లుతున్న ఏం పి ఎల్, రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. అంత ముందుకు పదో వార్డులో అఖిలపక్ష నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. నల్లటి బూడిదతో ప్రజల జీవనాలను హరిస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు చికిలంమెట్ల అశోక్, బొబ్బల శివ శంకర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర దేవి, ముప్పిడి కవిత, తంగళ్ళపల్లి అరుణ, చొల్లేటి కళావతి, మాస మోనిక, మందడి కృష్ణవేణి, దుబ్బాక స్వప్న, మిట్టపల్లి జ్యోతి, గుంటూరు భవాని, ముద్దగోని మంజుల, కాచం జయశ్రీ, బోయ అండాలు తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 5**

భగవంతునిపై విశ్వాసం ఉంచి దాన ధర్మాలకు పెద్ద పీట వేస్తూ ముఖ్యంగా ఆలయాల అభివృద్ధికి తోడ్పడితే వారికి ఆ భగవంతుడు అంతకు వెయ్యిరెట్లు ఎక్కువగా సిరిసంపదలు, సుఖశాంతులు కలిగిస్తాడని,అందరు ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలని నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధానార్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అన్నారు.ఆషాఢమాసం సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న శాఖాంబరి ఉత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న పట్టణ కేంద్రానికి చెందిన యాద వెంకన్న సునీత దంపతులు శనివారం ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 30కుర్చీలు ,కార్పెట్స్ విరాళంగా బహూకరించి తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు , చైర్మన్ వారికి భగవంతుడు అష్ట ఐశ్వర్య ములు కలగా చేయాలనీ కోరుతూ ఆశీస్సులు, శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ పుల్లెంల శ్రీనివాసగౌడ్ మంగమ్మ దంపతులు, యాదవెంకన్న సునీత దంపతులు తదితర భక్తులు పాల్గొన్నారు



## దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి :సిపిఐ(ఎం),

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జులై 5** ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో సిపిఐ(ఎం), సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం)పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న లుమాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల మీద కక్ష గట్టిందని, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఇది కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉండేటట్టు కొత్త చట్టాలను తీసుకొచ్చిందని ఈ చట్టాలు కార్మికులకు వ్యవసాయ కూలీలకు కూలీలకు రైతులకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి కాబట్టి ఈ చట్టాల్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న దేశవ్యాప్తంగా సర్వత్రిక సమ్మె చేయాలని సిఐటియు పిలుపునిచ్చిందని ఈ సమ్మెకు సిపిఎం పార్టీ వివిధ ప్రజాసంఘాలు పూర్తిగా మద్దతు తెలుపుతున్నాయని అన్నారు.కార్మికులు, కూలీలు,వ్యవసాయ కూలీలు, మేధావులు,అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు,దండు రవి,జాల యాదమ్మ,బోల్లెదు సైదులు,అర్థం శ్రీనివాస్ మానసపాయిన సైదులు,మహమ్మద్ అలీ,హమాలి కార్మికులు పాల రమేష్, నరసింహా, మల్లేష్, లింగస్వామి హమాలి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

## ఉదయ సముద్రం రిజర్వాయర్ 39, 40 కాలువల ద్వారా సాగునీరు విడుదల చేయాలి

### నారు మల్లు ముదిరి పోతున్నాయని రైతులు ఆవేదన



**నల్గొండ రూరల్ జూన్ 05, ప్రభాతవార్త:** నల్గొండ, తిప్పర్తి మండలాలకు వ్యవసాయ సాగు ఆధారిత డీ39, డీ40 కాలువల ద్వారా ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి సాగు నీటిని విడుదల చేయాలని రైతులు కోరారు. మండలంలోని పెద్ద సూరారం శివారుకు చెందిన రైతు నారగోని సైదులు మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు పడకపోవడంతో నారు మల్లు ముదిరి పోతున్నాయని, రోహిణి కార్తె ఆరుద్రకార్తలో పోసిన నారుమల్లు ఎండిపోతున్నాయని అన్నారు. కొద్దిమంది రైతులు బోరు బావుల కింద మాత్రమే కొద్ది కొద్దిగా వరి సాగు చేస్తున్నారని, మెట్ట పంటలైన పత్తి చేను బుర్ర గాలికి వాడు పట్టడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలోగా వర్షాలు కురువక పోతే రైతులు నష్టపోయి బీక్షగా మారే పరిస్థితి ఉందని, బోరు బావుల కూడా నీరు అందించే స్థితిలో ఉండవని వారు అన్నారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా అధికారులు చొరవ తీసుకొని ఉదయ సముద్రం రిజర్వాయర్ డీ39, డీ40 కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేసి రైతులని ఆదుకోవాలని స్థానిక రైతులు వేడుకుంటున్నారు.

## సమిష్టి గెలుపునకు సాధనం సహకార వ్యవస్థ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 5**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం,ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్, సహకార మంత్రిత్వ శాఖ, ఎన్ సి డి సి ఆధ్వర్యంలో సహకార మంత్రిత్వ శాఖ గైకొన్న చర్యలు వాటి ఫలాలపై ఒకరోజు జాతీయ సెమినార్ నిర్వహించారు.అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025ను, జూలై మొదటి శనివారాన్ని సహకార దినోత్సవంగా పాటిస్తూ విశ్వవిద్యాలయ వేదికగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్,ఐసిఎం డైరెక్టర్ డాక్టర్ ఆర్ గణేషన్,ఎన్ సి డి సి రీజనల్ డైరెక్టర్ శార్దూల్ జాదవ్,జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ పత్యా నాయక్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ సహచర్యం,సమాలోచన,సాధన,సమిష్టితత్వం,సంఘటితత్వం సూత్రాల ఆధారంగా ఏర్పడ్డ సహకార వ్యవస్థ దేశానికి ఎనలేని సేవలు అందించిందని అన్నారు.సహకార వ్యవస్థ ద్వారా గ్రామాలు విజయ పదంలో దూసుకెళ్లిన అనేక ఉదంతాలు వివరించారు.విద్యార్థులకు సైతం సహకార సంఘాల ఏర్పాటును విశ్వవిద్యాలయం పరిశీలించనుందని ఎన్సిడిసి సహకారంతో వారిలో నాయకత్వ లక్షణాలు దార్శనికత, సృజనను పెంపొం దించుటకు కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు.ఆర్జించిన జ్ఞానాన్ని సామాజిక స్పృహను జోడించి వినూత్న ఆలోచనలతో సమాజానికి ఉపయుక్తమైన ఆవిష్కరణలు గావించాలని సూచించారు.ఎన్ సి డి సి రీజనల్ డైరెక్టర్ శార్దూల్ యాదవ్ మాట్లాడుతూ ఎన్ సి డి సి ద్వారా వ్యవసాయం,రిటైల్ వాల్యూ ఎడిషన్,మార్కెటింగ్,ట్రేడింగ్,స్టోరేజ్ వంటి అనేక అంశాలలో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఎన్ సి డి సి ద్వారా అవకాశాలను అందిపుచ్చుకునే పద్ధతులను యువత ఉపాధికి వ్యాపారానికి ఉన్న అవకాశాలను సవివరంగా తెలియపరిచారు. ఐ సి ఎం డైరెక్టర్ డా॥గణేషన్ మాట్లాడుతూ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న 60 కార్యకార అంశాల ద్వారా సహకార వ్యవస్థలో అనేకమైన సంస్కరణలు సాధ్యమన్నారు.ఐ సి ఎం ద్వారా అవగాహన కార్యక్రమాలతో పాటు డిప్లమా కోర్సులు సైతం అందించనున్నట్లు ఈ రంగంలో ఉన్న అవకాశాలను యువతకు చేరవేసే ప్రతి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం సెమినార్ చైర్మన్ ఆచార్య ఆకుల రవి సహకార వ్యవస్థ చరిత్రను,డా॥శ్రీదేవి సహకార వ్యవస్థ మహిళా సాధికారతపై,రిటైర్డ్ అధికారి పి నరసింహారెడ్డి కోఆపరేటివ్ వ్యవస్థలో అవకాశాలపై ప్రసంగించారు.సహకార వ్యవస్థ ప్రాశస్త్యాన్ని తెలిపేలా రైతులు మరియు విద్యార్థులు అధికారులతో విశ్వ విద్యాలయ ముఖ ద్వారం నుండి పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్య క్రమంలో సెమినార్ చైర్మన్ ఆచార్య ఆకుల రవి,డైరెక్టర్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ,కన్వీనర్లు డా॥శ్రీదేవి, డా॥బి.ప్రసాద్ తదితర అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు, రైతులు, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## సాగర్ రిజర్వాయర్లో చేపల వేట నిషేధం

**నల్లగొండ ప్రభాతవార్త జూలై 5**



చేపల ప్రత్యుత్పత్తి కారణంగా నాగార్జునసాగర్ రిజర్వాయర్, దిగువ ప్రాంతం,0 వాడపల్లి వరకు ఈనెల 1 నుండి ఆగస్టు 31 వరకు చేపల వేటను నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు చరిత ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల మత్స్యకారులు ఈ నెల 1 నుండి ఆగస్టు 31 వరకు పైన పేర్కొన్న నిర్దేశిత ప్రాంతంలో చేపల వేట చేయరాదని, ఒకవేళ ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి చేపల వేట కొనసాగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.


## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ కు ఆకాంక్ష విద్యార్థి ఎంపి

**హాలియా, ప్రభాతవార్త, జూలై 5:**



జూన్ 29 న మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన నల్లగొండ జిల్లా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ (600 మీటర్స్) లో ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్ పవన్ కుమార్ 600 మీటర్స్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి జూలై 5,6 న వరంగల్ జిల్లా హన్మకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తూనే ఉండాలి...ఆర్ఎస్‌పి



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 5** విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తూనే ఉండాలని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నట్లు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా, వసతి, ఆరోగ్య సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి దిగజారుతోందని, యూని వర్సిటీల్లో మౌలిక సదుపాయాలు లేవని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారని తెలిపినట్టు నవీన్ తెలిపారు.ఈ పరిస్థితులకు అంతు చెప్పాలంటే, విద్యార్థుల న్యాయమైన పోరాటం అవసరం అని,త్వరలోనే రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలను సందర్శించి విద్యార్థుల సమస్యలపై అధ్యయనం చేస్తాను అని తెలిపినట్లు తెలిపారు. ప్రభుత్వంపై విద్యార్థి లోకం నిరంతరం పోరాటం సాగించాలని విద్యార్థులకు ఇచ్చినటువంటి అనేక మైనటువంటి హామీలు నిలబెట్టు కోవాలని, దాన్ని సాధించాలంటే ఉద్యమం అవసరం," అని స్పష్టం చేశారు.విద్యార్థులు గళమెత్తితే మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థి శక్తి ఏ రాజకీయాన్ని అయినా మేల్కొలిపే శక్తిగా మారుతుందని అభిప్రాయపడ్డారు అని తెలిపారు. వాడపల్లి నవీన్ మాట్లాడుతూ – "విద్యార్థుల కోసం పోరాడే నాయకుడిగా ప్రవీణ్ కుమార్‌ను కలవడం గర్వంగా ఉందని,వారి ప్రోత్సాహంతో విద్యార్థి సమస్యలపై మా పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుంది అన్నారు.ఈ భేటీ రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలకు కొత్త దిక్సూచి అవుతుంది అని వారు తెలిపారు.

## నూతన ఆలోచన, దృక్పథం ఆచరణ గల ప్రతి విద్యార్థికి పేటెంట్ సాధ్యమే..

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 5**



నూతన ఆలోచన, దృక్పథం ఆచరణ గల ప్రతి విద్యార్థికి పేటెంట్ సాధ్యమేనని మహాత్మా గాంధి విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. ఐ పి ఆర్ సెల్ మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం నల్లగొండ, శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మేధో సంపత్తి హక్కులపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల వినూత్న ఆలోచన, ఆచరణాత్మక ,దృక్పధానికి క్రమశిక్షణ తోడైతే ప్రతి ఒక్కరూ శాస్త్రవేత్తలుగా ఎదిగి పేటెంట్ సాధించడం సులువు అని అన్నారు. సామాజిక సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉందని అన్నారు. అనంతరం హైదరాబాద్ నల్సార్ విశ్వవిద్యాలయ అధ్యాపకులు నివేద, చరణ్ తేజ్లు మేధో సంపత్తి హక్కుల పై విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా నివేద మాట్లాడుతూ మేధో సంపత్తి హక్కుల చరిత్ర పూర్వాపరాలు మార్కెట్లో జరుగుతున్న మోసాలపై ,ట్రేడ్ మార్కులు,సంపత్తి హక్కులపై విద్యార్థులకు వివరించారు. అనంతరం చరణ్ తేజ్ మాట్లాడుతూ మేధో సంపత్తి హక్కుల దరఖాస్తు పేటెంట్ పొందే విధానం దాని ఆవశ్యకతలను ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు.ఈ కార్య క్రమంలో ఐపిఆర్ సెల్ డైరెక్టర్ దోమల రమేష్,సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥కె.ప్రేమ్సాగర్, డా॥రామచందర్ గౌడ్,డా॥మదిలేటి,డా॥ తిరుమల, డా॥శాంత కుమారి, డా॥మచ్చేందర్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను మండలానికి కేటాయించాలి

**చిట్యాల, జులై 5, ప్రభాతవార్త**



రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను చిట్యాల మండలానికి కేటాయించాలని స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రవరం సునీల్ డిమాండ్ చేశారు. మొదటి విడత గురుకుల పాఠశాల ఏర్పాటు కోసం స్థలం లేదన్న సాకుతో ఇతర మండలానికి తరలించారని, రెండవ విడతలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడానికి కోసం అధికారులు స్థలానికి సమీకరించాలని కోరారు. నియోజకవర్గంలోని మిగతా ఐదు మండల లో వివిధ విద్యా సంస్థలు ఉన్న చిట్యాల మండలంలో ఏ ఒక్క విద్యా సంస్థ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# 206 సంఘాలతో జేఏసీ ఏర్పాటు

**50 ప్రధాన డిమాండ్లతో ప్రభుత్వ ముందుకు....**

**యాదగిరిగుట్టలో తెలంగాణ గెజిటెడ్స్ ఆఫీసర్స్ సమావేశంలో తీర్మానాలు..**

*..యాదగిరిగుట్ట, జూలై 5 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించగా ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్రసంఘ కార్యవర్గం, తెలంగాణ 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 106 శాఖల పోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు.రాష్టములో 80 వేల ఉద్యోగుల సంఘం, 106 డిపార్ట్ గల అతి పెద్ద సంఘమని, కొత్తగా206 సంఘాలతో జేఏసీ సంఘం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. 50 డిమాండ్ లతో ప్రభుత్వం ముందు తమ సమస్యలు, విషయాలు ఉంచామని తెలిపారు. గ్రీన్ ఛాలెంజ్లో పెండింగ్ లో ఉన్న బిల్స్ మాకు చెల్లించాలని ప్రభుత్వమును కోరుతున్నామన్నారు. 2015 లోఇచ్చిన ప్రభుత్వం ఆములు ప్రకారం ఇంకా అదే కొనసాగుతోంది కాలం చెల్లిన జీవోలతో ప్రభుత్వము వెళ్లదీస్తున్నదని ఉద్యోగుల పట్లహెల్త్ కార్డ్ విషములో నిరక్ష ్యల్లి వహిస్తే కార్యచరణ చేపడుతామని హెచ్చరించారు. పీఆర్ సీ రిపోర్ట్ తెప్పించుకొనిడిమాండ్లను రెండవ పీర్ సినీ అమలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు గత ప్రభుత్వం సమస్యలను పట్టించుకోలేదని పదవి విరమణ పొందిన అధికారులను తిరిగి సర్వీస్ లోకి తీసుకోరాదని ఏకగ్రీవ తీర్మానం చేశారు.

# యాదగిరిగుట్టలో శ్రీ స్వామివారికి జన్మనక్షత్ర వేడుకలు.

## గిరిప్రదక్షిణ చేసిన వేలాదిమంది భక్తులు.

*... యాదగిరిగుట్ట, జూలై 5 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారికి శనివారం జన్మ నక్షత్రం స్వాతి వేడుకలు





అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ముఖమండపంలో అష్టోత్తర శతఘటభిషేక కార్యక్రమం జరిపారు. 100 కళాశాలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. జలాలతో పాటు సుగంధ ద్రవ్యాలు, పంచామృతం మిళితమైన వాటికి పంచసూక్త పఠణాలు చేశారు. మంగళ వాయిద్యాలతో శ్రీ స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన భక్తజనులు శ్రీ స్వామివారి ఆలయం లో జయ జయ ధ్వానాలతో సంతోషం వ్యక్తం చేశారు. వేకువ జామున వేలాదిమంది భక్తులు గిరిప్రదక్షి ణ చేశారు. ఆర్డిఓ కృష్ణారెడ్డి, డిఇఓ దోర్బల భాస్కర శర్మ, ఇతర ఆలయ అధికారులు, ఉద్యోగులు గిరిప్రదక్షి ణ



లో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలతో

# సర్వారం సొసైటీలో కాంగ్రెస్ పార్టీ అరాచకం

## మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్

*గరిడేపల్లి, జూలై 5, ప్రభాతవార్త :*



మండలంలోని సర్వారం సహకార సంఘం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమానికి పాల్పడి అరాచకం సృష్టించి అనధికారిక నూతన పాలకవర్గాన్ని నియమించుకున్నారని మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ విమర్శించారు. శనివారం ఆయన మండల బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వారం సింగిల్ విండో చైర్మన్ గా అధికారికంగా వీరం రెడ్డి శబ్బిరెడ్డి చైర్మన్ అయ్యారని, ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన డైరెక్టర్లు రెండుసార్లు అవిశ్వాస తీర్మానం పెట్టి కూడా ఫలితం సాధించలేకపోయారని అన్నారు. పూర్తిస్థాయి డైరెక్టర్లు లేకున్నప్పటికీ అవిశ్వాస తీర్మానం పెట్టి అభాష్ పాలయ్యారని ఆయన గుర్తు చేశారు. దీంతో అప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు రాజీనామా చేశారని తెలిపారు. ఆ సమయంలో డిసిఒ పద్మజ కాంగ్రెస్ పార్టీలో చేరితేనే నీ పదవి ఉంటుందని లేకుంటే నిన్ను తొలగించడం జరుగుతుందని పాలకవర్గాన్ని బెదిరించటం అన్యాయం అన్నారు. ఒక అధికారి కాంగ్రెస్ పార్టీకి తృప్తిగా మారి ఈ రోజున రాజీనామా చేసిన డైరెక్టర్లను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతో వారిని కార్యవర్గంలోకి తీసుకొని అధికార పార్టీ నాయకుల అండదండలతో అధికార దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వచ్చే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందని మా కార్యకర్తలకు జరిగిన అన్యాయానికి తప్పనిసరిగా బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. అనధికారిక పాలకవర్గాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తుండగా సహకార సంఘం వద్దకు రాకుండా బి.ఆర్.ఎస్ నాయకులపై పోలీసులు దౌర్జన్యంగా అడ్డుకొని అరెస్టు చేశారని ఆయన ఆరోపించారు. ఆరు గ్యారంటీల హామీ ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమై, గ్రామాల్లో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారని తెలిపారు. ఎక్కడా లేనివిధంగా ప్రత్యేక ఆదేశాలంటూ, ప్రత్యేక జీవోలు అని చెప్పి అనధికారిక పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి బాధ్యతలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో సర్వారం సహకార సంఘం మాజీ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, కడియం వెంకట్ రెడ్డి గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కీత రామారావు, నట్టే సైదయ్య, కీత నాగరాజు, తెల్లబాటి నరేష్, మామిడి వెంకటేశ్వర్లు, సుక్క, సాయి, గుగులోతు వెంకటరామ్, గుగులోతు నరేందర్, సాంపూ నాయక్, నాగరాజు, గుగులోతు హేమ్లా నాయక్, నట్టే రాజ్యం, నందిపాటి ముత్తమ్మ, కందుల గోవిందరెడ్డి పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి.



*ఆలేరు జులై 5 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం తాజా కూరగాయలతో విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు .శనివారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని రాజాపేట కి సంబంధిచిన మహాత్మా జ్యోతిబా పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో ఉండే కిచెన్ ని తనికి చేసి కిచెన్ పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం రుచి కరంగా విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. కిచెన్ లో ఉన్న కూరగాయల్ని పరిశీలించి నాణ్యత సరిగ్గా లేకపోవడంతో సంబంధికాంట్రాక్టర్లకి కి చెప్పి ఎప్పటికప్పుడు తాజాగా అన్ని రకాల కూరగాయలు తీసుకొచ్చి వండాలన్నారు. హాస్టల్ లో నీటీ సదుపాయం కోసం మిషన్ భగీరథ ట్యాంక్ కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ అడగటంతో వెంటనే కలెక్టర్ సంబంధిత అధికారికి ఫోన్ చేసి వెంటనే ట్యాంక్ నిర్మించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ సురేఖ,ఫుడ్ ఇంచార్జ్ చింతకింది స్వప్న, పి ఈ టీ గడసంతల మధు సుధన్, రవి కుమార్, తహసీల్దార్ వి. ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఆర్ ఐ పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును పరిశీలించిన రైతు సంఘం

*మునగాల జులై 5 ప్రభాతవార్త*



మునగాలలోని ఎల్. 33 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ 33 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము మునగాల మొదటి స్టేజీలో గల ట్రాన్స్ఫార్మర్ ని ఈ వేసవికాలంలో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ను పగలగొట్టి కాపర్ వైర్ ని ఆయిల్ ని దొంగతనం జరిగినట్లు తెలిపారు. ఈ వానాకాలం సీజన్ మొదలై దాదాపు నెలరోజులు అవుతున్నప్పటికీ ఈ సీజన్ లో సరైన వర్షాలు పడని కారణంగా ఇప్పటివరకు నారుమళ్లు కూడా పోయని పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయించి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గడ్డం. వినోద్ కిన్నెర .వెంకన్న ,ఉప్పుల. కృష్ణారెడ్డి, దాసరి. శీను, కోదాటి .శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా భూభారతి, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన

*మునగాల జులై 5 ప్రభాతవార్త*



వ్తేగవంతంగా భూభారతి, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన జరుగుతున్నట్లు తహసిల్దార్ బుసిరెడ్డి. రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పది రోజులుగా రెవెన్యూ సిబ్బంది మండల వ్యాప్తంగా భూభారతి గ్రామసభల్లో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను నూతనంగా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు శరవేగంగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతున్నామని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎలాంటి దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు తాను ప్రత్యేక దృష్టితో తన సిబ్బంది తో కలిసి పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలకు రెవెన్యూ సేవలు విస్తృతం చేస్తూ ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పారదర్శకతతో పని చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా భూభారతి దరఖాస్తుల ప్రక్రియ నూతన రేషన్ కార్డుల ప్రక్రియ, రేషన్ కార్డుల తొలగింపు జాబితా, నూతన రేషన్ కార్డుల మంజూరు జాబితా సిద్ధం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మండల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలుసద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# మీనా కళాశాలపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కి వినతి

మిర్యాలగూడ. జూలై 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం ని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని మాల మానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రవి మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం కళాశాల సిబ్బంది ఆర్ కే రెడ్డి, అస్మా, పూజలు అడ్మిషన్ కోసం కోదాడ నియోజకవర్గం మునగాల మండలం నారాయణగూడ గ్రామానికి చెందిన కొలుకులపల్లి అఖిల అనే విద్యార్థి ఇంటికెళ్ళి, తమ కళాశాలలో ఉచిత అడ్మిషన్ ఇస్తామని నమ్మించి ఆమె టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లు తీసుకు వెళ్లారన్నారు. కాగా అఖిల గత మూడేళ్లుగా తన సర్టిఫికెట్ లు ఇవ్వాలని మీనా కాలేజ్ చైర్మన్ ఎండి మహిమూద్ అలీని పలు మార్లు వేడుకున్నప్పటికి కనికరం చూపలేదన్నారు.



తండ్రి లేకున్నా తల్లి కూలీ పనులు చేస్తూ బిడ్డ ని సాకుతుందని, తక్షణమే అఖిల సర్టిఫికెట్ లు ఇప్పించాలని సబ్ కలెక్టర్ ని వేడుకున్నారు. కార్యక్రమం లో మాల మానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలి

మిర్యాలగూడ జూలై 5 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నాగరాజు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని కోర్టులను శనివారం తనిఖీ చేశారు. తొలి సారి మిర్యాలగూడకు వచ్చిన ఆయనకు ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎ.భూపతిరెడ్డి, కోశాధికారి సాయికుమార్ లు మొక్క అందించి స్వాగతం పలికారు. సముదాయంలోని ఐదో అదనపు జిల్లా కోర్టు, సబ్ కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో, మూడో జూనియర్ సివిల్ జడ్జి, స్పెషల్ కోర్టులలో సెక్షన్లను, రికార్డులను, అదేవిధంగా న్యాయమూర్తుల నివాస గృహాలను పరిశీలించారు. కోర్టుల్లో పెండింగ్ కేసులను పరిష్కరించాలని కోరారు. కోర్టులో పెండెన్సీ తగ్గించాలనీ ఆయన కోరారు. బార్ అసోసియేషన్ లో న్యాయవాదులతో



జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ కోర్టు ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్, జీరాక్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కరణం లింగయ్య, శ్రీనివాస్, బాలు, నాయుడు,ఎల్లయ్య, ప్రసాద్, ఎండి.ఇబ్రాహీం ఉన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి




భువనగిరి రూరల్ జూలై 5 ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్ అన్నారు శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని, స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కాకపోవడంతో సర్టిఫికెట్లు తీసుకుందామంటే ప్రైవేటు కళాశాల యజమాన్యాలు ఇవ్వకుండా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టి,బిసి,మైనార్టీ, గురుకులాలకు, వసతి గృహాలకు సొంత భవనలు లేకపోవడంతో సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తూ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. లేదంటే రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కర్లపల్లి భవాని శంకర్, పట్టణ సహాయ కార్యదర్శు సతీష్, నాయకులు సంతోష్, అభిషేక్, కార్తీక్, తిలక్, రాంచరన్, యశ్వంత్, ఏలేక్ తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త

పట్టణంలోని 17,18 వార్డుల పరిధిలోని రత్నానగర్ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కాలనీ ప్రజలు మునిష్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. కాలనీలో ప్రత్యేక వాటర్ ట్యాంక్ ని నిర్మించి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని కాలనీ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో మేడి యాదయ్య, కర్నాటి శ్రీనివాసులు, ఏ. నాగరాజు, సుదర్శన్ తో పాటు రత్నానగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలు

చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త



సహకార దినోత్సవం ను శనివారం చౌటుప్పల్ సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో సహకార సంఘాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయన్నారు. సంఘ సభ్యులకు, రైతులకు సహకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసి సభ్యుడు చెన్నగోని అంజయ్య, సంఘం కార్యదర్శి వై రమేష్, సిబ్బంది వినోద్, మహిపాల్ రెడ్డి, నరేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# నేడు స్వర్ణగిరి ఆలయంలో లక్షతులసి సహస్రనామార్చ

భువనగిరి రూరల్ జూలై ప్రభాతవార్త



: పట్టణ పరిధిలోని స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి(శయన ఏకాదశి )ని పురస్కరించుకొని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన వెంకటేశ్వర స్వామి వారికి ఆదివారం లక్ష తులసి దళాలతో ప్రత్యేక సహస్రనామార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. భక్తులు సంయమనం పాటించి స్వామివారి కటాక్షమును పొందాలని అన్నారు.

# చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

.రామన్నపేట, జూలై 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శనివారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. పూజారి గోపిచార్యులు!భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉపేందర్ జానకి, కొత్తమాసు మధుసూదన్ శోభారాణి, సోమ నరసింహా చారి ,కసిరెడ్డి ఇంద్రారెడ్డి ,కామిశెట్టి రాధా కిషన్, కోట సుధాకర్, వనం బిక్షం మణెమ్మ, భూసాని యాదగిరి వరమ్మ, మిరియాల వెంకటయ్య ,సాల్వేరు భాగ్యలక్ష్మి ,, బైరగోని రాజిక ,పోత్నాని జ్యోతి, బాలగోని కలమ్మ, శోభ, వోగే రాజేష్ సరిత, కనకాల శశిధర్ రెడ్డి, శివరాత్రి రమేష్, తడక మల్ల వేణు ,కానుకుర్తి!! దొంత యాదగిరి, రవ్వ పాండు, పెండెం శ్రీహరి,జిల్లా అశోక్, ఏలూరి శీను, పసునూరి ధనుంజయ, పున శ్రీను, సూర్య పెల్లి చంద్రం, గంగుల మురళి పాల్గొన్నారు.

# శిబిరం ప్రజాసేవలో రోటరీ క్లబ్ ముఖ్య పాత్ర పోషిస్తుంది

భువనగిరి రూరల్ జూలై 5 ప్రభాతవార్త

: ప్రజా సేవలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను గ్రామాలకు సైతం విస్తరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ వారు ఉచిత మేఘ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హనుమంతరావు హాజరై రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.యశోద హాస్పిటల్ కు చెందిన పదిమంది వైద్యుల బృందం కలెక్టరేట్ సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు ఏ వృత్తిలో ఉన్న ఆరోగ్య పరిరక్షణ అనేది ముఖ్యమని, కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ అధ్యక్షులు పలువుల నాగేశ్వరరావును అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ తరుపున మరెన్నో ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లు వీరారెడ్డి, భాస్కరరావు, డీఆర్ డిఓ నాగిరెడ్డి, డిఎంహెచ్ఓ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ,రోటరీ 3150 గవర్నర్ నామిని హరిహర ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్, శెట్టి బాలయ్య యాదవ్, ప్రకాష్ రెడ్డి, ఎంపల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింగరావు, మాజీ కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, రోటరీ సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల జులై 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పాత నేరేడుచర్ల రోడ్ లో గల వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర యారవ శ్రీనివాస్ ఇంటి బజార్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్ చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ట్రాన్స్ ఫార్మాఏర్పాటులో భాగంగా విద్యుత్ పనులు చేపడుతున్నందున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు గృహ, వ్యాపార విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు

## సర్వారం సింగిల్ విండో చైర్మన్ గా ముత్యాలు

గరిడేపల్లి, ప్రభాతవార్త



మండలంలోని సర్వారం సహకార సంఘం నూతన అనధికారిక పాలకవర్గం శనివారం బాధ్యతలు స్వీకరి ంచారు. ప్రస్తుతం చైర్మన్ గా వ్యవహరిస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ కమల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సర్వారం సింగిల్ విండో కు అనధికారిక పాలకవర్గాన్ని నియమిస్తున్నట్లు జిల్లా సహకార సంఘం అధికారి పద్మ ప్రత్యేక ఆదేశాలతో కూడిన ఉత్తర్వులను అందజేశారు. దీని ఆధారంగా నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మొత్తం పాలకవర్గం 10 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగిందని దీనిలో సంఘం చైర్మన్ గా ముత్యాల గౌడ్, వైస్ చైర్మన్ తో పాటు మిగిలిన ఎనిమిది మంది సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్గా ఎన్నికైన పెండెం ముత్యాల గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాల నిర్వహిస్తానని ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సంఘం అభివృద్ధికి రైతుల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్, ఆశా రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సీతారామరెడ్డి, రామాంజి గౌడ్, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, సహకార బ్యాంక్ కమిటీ సభ్యులకు, మాజీ ఎంపీటీసీలకు, సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలకవర్గంలో వైస్ చైర్మన్ గా గుమ్మడవెల్లి కృష్ణకుమారి, సభ్యులుగా దొంతగాని ఎల్లయ్య, మీసాల యోహాన్, మూల గుండ్ల సుధాకర్ రెడ్డి, కొత్త చంద్రారెడ్డి, ఎడవెల్లి వెంకటరెడ్డి, పెండెం కోటేశ్వరరావు, గట్టి కొప్పుల లక్ష్మారెడ్డి, బానోతు రమేష్ లు బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి గోపి, కార్యాలయ ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రీతికరమైన తొలి ఏకాదశి

మేళ్లచెరువు జులై 5 ప్రభాతవార్త



ఆషాఢమాసంలో వచ్చే శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా వర్ణించింది పద్మపురాణం. శ్రీమహాలక్ష్మి సమేత శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన తొలి ఏకాదశి సకల దేవీ దేవతలకు పవిత్రమైనది, ప్రీతికరమైనది ఏకాదశి. ప్రతి నెలలో వచ్చే రెండు ఏకాదశులు సంవత్సరంలో మొత్తం 24 ఏకాదశులు, అధిక మాసం వచ్చినపుడు మరొక రెండు ఏకాదశులు కలుస్తాయి. ప్రతి ఏకాదశి పరమ పవిత్రమైనది. ప్రతి ఏకాదశికి ప్రత్యేక పేర్లు ఉంటాయి. తొలి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, భీష్మ ఏకాదశి, లలిత ఏకాదశి, కామిక ఏకాదశి ఇలా వివిధ నామాలతో ఏర్పడిన ఏకాదశిలలో తొలి ఏకాదశికి అత్యంత ప్రాధాన్యం ఉన్నది. జులై 6వ తేది ఆదివారం వచ్చే శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా, శయన ఏకాదశిగా పద్మపురాణం వర్ణించింది. తొలి ఏకాదశి రోజున దేశమంతటా అన్ని దేవాలయాలలో ప్రత్యేక అభిషేకములు, ప్రత్యేక పూజలు, అనేక వ్రతములు, హోమములు, యాగములు జరుగుతుం టాయి. పండరీపురం పాండు రంగ ఉత్సవం, శ్రీకాళహస్తి, ద్రౌపది, ధర్మ రాజు, అగ్ని గుండాల ఉత్స వంకూడా తొలి ఏకాదశి రోజునే జరుగుతాయి. తొలి ఏకాదశి రోజు గోపద్మ వ్రతం ఆరంభమై కార్తీకమాసం వరకు గోమాత వ్రతపూజలు జరుగుతుంటాయి. శ్రీమహా విష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపైన శయనించే శుభదినం కనుక దీని ని శయన ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఖగోళపరంగా చూస్తే ఈరోజు దాకా ఉత్తర దిశగా వాలి కనిపించే సూర్యుడు తొలి ఏకాదశి నుంచి దక్షిణ దిశగా వాలినట్లు కనిపి స్తారు. దక్షిణాయనంలో వచ్చే మొదటి ఏకాదశి కనుక దీనిని తొలి ఏకాదశి అని వ్యవహరించారు. తొలి ఏకాదశి రోజు నుంచి కార్తీక శుద్ధ ఏకాదశి వరకుగల సమయాన్ని చాతుర్మాసము అని అంటారు. ఏకాదశి వ్రతములు ఆచరించిన వారికి ఏకాదశి రోజున భక్తి శ్రద్ధలతో అర్చనలు, అభిషేక ములు, పూజా కార్యక్రమములు, వ్రతములు, దైవనామ స్మరణ భజనలు, 24 గంటల ఏకానామ భజనలు నిర్వహించే భక్తులకు తొలి ఏకాదశి రోజున దైవ కార్యక్రమాలలో పాల్గొనే భక్తులకు శుభాలు కలుగుతాయి.

## ట్రేడ్ లైసెన్స్ ల పై అవగాహన



నేరేడుచర్ల జూలై 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 34వరోజు శనివారం ట్రేడ్ లైసెన్స్ లపై అవగాహన కల్పించారు, పురపాలక సంఘం పరిధిలోని 2వ వార్డులోని శివాజీనగర్ లో డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీయించారు,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులకు సీబిజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించారు ,ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



హుజూర్ నగర్ టౌన్, జూలై 5 ప్రభాతవార్త :

జులై 7న హుజూర్ నగర్ నియోజక వర్గంలో అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావ దినోత్స వం ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావూరి విజయ భాస్కర్ అన్నారు. పట్టణంలోని టౌన్ హాల్లో నియోజకవర్గ ఇన్చార్జి పెదవంగ కాటమయ్య మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన, వాడ, వాడల్లో ఆవి ర్భావ దినోత్స వం రోజున ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి మాదిగల ఐక్యతను చాటుకుందామని పిలుపునిచ్చారు. 31 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్య మ పోరాటంలో అమరులైన మాదిగ అమర సోదరులకు కార్యక్రమం నంద ర్భంగా జోహార్లు అర్పించాలని కోరారు. టి ఎమ్మార్పీ ఎస్ నాయకులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వం లో తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాట కార్యక్ర మాలు నిర్వహించిందని తెలిపారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావే శంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్ల చెరువు ముక్కంటి మాదిగ, నాయకు లు మిద్దె వెంకటేశ్వర్లు మాదిగ రెడ పంగు రాము మాదిగ, కస్తాల సైదులు, కస్తాల రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల కంపెనీల వత్తిడిని తట్టుకోలేం

### ఈనెల 10 వరకే యూరియా అమ్మకాలు


### ఎరువుల డీలర్ల ఆవేదన

నేరేడుచర్ల జూలై ప్రభాతవార్త

యూరియా కొనుగోలు చేయాలంటే ఎమ్ ఆర్ పి ధరకు ఇవ్వడం లేదని ఈనెల 11 నుంచి యూరియా అమ్మకాలునిలిపివేయాలని నిర్ణయించినట్లు నేరేడుచర్ల ఫర్టిలైజర్స్ డీలర్ల అసోషియేషన్ నిర్ణయించినట్లు డీలర్లు తెలిపారు. శనివారం నేరేడుచర్లలో డీలర్లు సమావేశం నిర్వహించుకొని యూనియన్ గా ఏర్పడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్ ఆర్ పి ధరకంటే యూరియాను కం పెనీలు అధిక ధరకు డీలర్లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక లారీ ట్రాన్స్ పోర్ట్ కిరాయిలు కూడా తామే భరించాల్సి వస్తుందని, యూరియాతో పాటు వ్యవసాయ అవసరాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని కంపెనీలు లింకులు పెడుతున్నాయన్నారు. అందుకే తాము ఈనెల 10 వరకు స్టాకు అమ్మివేసి యూరియా అమ్మకాలు నిలిపివేయాలని నేరేడుచర్ల ఫర్టిలైజర్స్ అసోషియేషన్ తీర్మానం చేసినట్లు డీలర్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీలర్లు పోలా విశ్వనాథం, సింగిరి కొండ లచ్చయ్య, వెంకటేశ్వరావు, ఎం. వెంకటరెడ్డి, సీహెచ్ రాజేష్ రెడ్డి, జి. రామారావు, సాయి శ్రీనివాసాఫర్టిలైజర్, అక్షయ ఫర్టిలైజర్, కావ్యశ్రీ ఫర్టిలైజర్ యాజమాన్యాలు పాల్గొన్నారు.




## ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన పెంచికల్ దిన్న విద్యార్థిని



నేరేడుచర్ల జులై 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20242025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన సద్దల గీతిక ట్రిబుల్ ఐటీ బాసర గురుకుల పాఠశాలలో ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్స్ కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు శనివారం తెలిపారు, ఈ సందర్భంగా గీతికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఉపాధ్యాయ బృందం గీతికతో పాటు తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి సద్దల నాగరాజు, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, ఎల్.గోపయ్య, ఎస్.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీస్



నేరేడుచర్ల జూలై 5 ప్రభాతవార్త

ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ ను శనివారం సిఐటియు ఆధ్వర్యంలోనేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లిఅశోక్ రెడ్డి కి సమ్మె నోటీసు అందజేశారు, ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా చేయడం వలన కార్మికులకు తీవ్ర నష్టం కలుగు తుందని వెంటనే నాలుగు లేబర్ కోడ్ లో నురద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఇప్పటికే మున్సిపల్ కార్మికులు కాంట్రాక్టు కార్మికులుగా వెట్టిచాకిరి చేస్తున్నారని 30 సంవత్సరాలు పైబడి దాటుతున్న ఇప్పటివరకు పర్మినెంట్ చేయలేదని మున్సిపల్ కార్మికులకు పర్మనెంట్ చేసి సీనియార్టీ ప్రకారం పదోన్నతిఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వాలని జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని కోరారు ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ జానీ రాములు కొండలు పాల్గొన్నారు

## సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల జూలై 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల లో శనివారం టి యు సి ఐ ఆధ్వర్యంలో ఈనెల 9వ తారీఖున జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్ననాలుగు చట్టాలను రద్దు చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తా అన్న అన్ని పథకాలను వెంటనే అమలు చేయాలని అన్ని కార్మిక సంఘాలతో కలిసి 9వ తారీఖున ఇట్టి బహిరంగ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు, ఈకార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు షేక్ రజాక్ ,హుజూర్ నగర్ ఆటో యూనియన్ నాయకుడు బైరం ఆనంద్, దేవయ్య, తాలూరి లక్ష్మయ్య ,నాశయ్య కట్ట దేవయ్య, తాళ్లూరి రంగయ్య, గడ్డి శాంతయ్య, మాతంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## జాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



రాజాపేట జూలై 5 ప్రభాతవార్త

జాల గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం, పంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, కొల్లూరు ఆంజనేయులు, ఠాకూర్ శ్రవణా భాయ్, గుర్రాల బాల కనకయ్య, బత్తుల బాలయ్య, ఇమ్మానియేల్, ధర్మసిద్ధయ్య, కొల్లూరి కోటయ్య, దొబ్బల గణేష్, కారోబార్ నరసింహులు పాల్గొన్నారు. శిబిరాన్ని గుంటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు

## రాజపేటలో మొహరం పండుగ వేడుకలు



రాజాపేట, జులై 5 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలో మొహరం పండుగ పురస్కరించుకొని శనివారం పీర్ల ఊరేగింపు జరిగింది. రాజపేటకు చెందిన పీర్లతోపాటు వివిధ గ్రామాలలో ఆశిర్ఖానాలో ఏర్పాటు చేసిన పీర్లను ఊరేగించారు. డప్పు చప్పుల్లతో శిగాలు ఊగుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూ ముస్లింల ఐక్యతకు, మరింత స్నేహ సంబంధం పెంపొందించేందుకు మొహరం వేడుకలు దోహదపడతా

## జనవరి 27 నుంచి యాదాద్రి చల్లూరు మేడారం జాతర

రాజపేట, జులై 5 ప్రభాతవార్త



రాజపేట మండలం చల్లూరు గ్రామ శివారులోని యాదాద్రి చల్లూరు మేడారం జాతర వచ్చేఏడాది 2026 జనవరి 27వ, తేదీ నుండి ఐదు రోజులపాటు జరగనుందని నిర్వాహకులు తెలిపారు. శనివారం మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి వివరాలు చెప్పారు. జనవరి 27వ, తేదీన మంగళవారం ఎల్లమ్మకు బోనాలు, 28వ, తేదీ బుధవారం సారలమ్మ గద్దపైకి వచ్చుట, 29వ, తేదీ గురువారం సమ్మక్క గద్దె పైకి వచ్చుట, 30వ, తేదీ శుక్రవారం మొక్కులు చెల్లించుట, 31వ, తేదీ శనివారం అమ్మవారల వన ప్రవేశం, కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు.

## చైల్డ్ వెల్ఫేర్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

రాజపేట జూలై 5 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలో శనివారం చైల్డ్ వెల్ఫేర్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. వివిధ వ్యాపార సంస్థల్లో బాల కార్మికులు 18 సంవత్సరాల లోపు పనిచేసే పిల్లల గూర్చి ఆరా తీశారు. వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ అందజేశారు.

## సెల్ టవర్ ను నిలిపివేయాలి.



ఆలేరు జూలై 5 ప్రభాతవార్త

ఆలేరు నగర పురపాలక సంఘం 7 వ వార్డు సుభాష్ నగర్ లో మొబైల్ టవర్ నిర్మాణం చేయవద్దని కాలనీ సభ్యులు శనివారం ఆలేరు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వార్డులో నివసించే ప్రజల ఆరోగ్యరీత్యా ,ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ,చిన్నపిల్లలపై దుష్ప్రభావం పడుతుంది కనుక సెల్ టవర్ నిర్మాణానికి అభ్యంతరం తెలుపుతున్నట్లు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మాణానికి అనుమతి నిరాకరించగలరని, కోరారు. ఈ మొబైల్ టవర్ నిర్మాణాన్ని నివాస స్థలాలకు దూరంగా తరలించడంలో మాకు సహకరించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మహేష్, పాగంటి కృష్ణ,యాట విజయ లక్ష్మి ృ,లావణ్య, యాదగిరి

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



తుర్కపల్లి, జూలై 5 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలంలో పలు కుటుంబాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం పరామర్శించారు. పెద్దతండ గ్రామంలో మోతీలాల్, గొల్లగూడెం గ్రామంలో దేశ పాండే బాలయ్య, నాగాయపల్లి తండాలో స్వామి నాయక్, బిల్యానాయక్ తండాకు చెందిన భూక్య గోవింద్ లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్రెడ్డి, మాజీ ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్ ,ఏఏంసీ బోయిన రాజయ్య, బద్దు నాయక్, నరసింహారెడ్డి, రాజేష్ నాయక్, సాగర్ల పరమేష్ యాదవ్ ,ఎండి రహమత్ షరీఫ్, బిచ్చు నాయక్, హరి నాయక్ ,లచ్చిరాం ,భాస్కర్, నల్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు



రాజాపేట జూలై 5 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో శనివారం మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ నేత కెసిఆర్ త్వరగా కోలుకోవాలని వేడుకుంటూ టిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కెసిఆర్ పేరున గోత్ర నామ అర్చనలు పూజలు జరిపారు. రాజపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వేద బ్రాహ్మణుడు శ్రీ చలివేదుల రామకృష్ణ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, 2028లో తిరిగి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రాన్ని సువరిపాలన దిశగా కేసీఆర్ నాయకత్వంలో ముందుకు తీసుకుపోవాలని మండల నాయకులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని, ఆలయంలోని ఇతర దేవత మూర్తులను మనస్ఫూర్తిగా కోరారు. నిండు ఆయురారోగ్యాలు తో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, పార్టీ సెక్రటరీ జనరల్, పాల చైర్మన్ సంధిల భాస్కర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జశ్వంత్, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, పాముకుంట అధ్యక్షుల మెలుగు సోమలింగం, పిఎసిఎస్ డైరెక్టర్ జన్నపల్లి ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల యువ నాయకుడు సగ్గు అంజనేయులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన ఇంజ మహేష్

రాజాపేట జూలై 5 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి, సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను యాదాద్రి భువనగిరి జిల్లా ఎంజిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ హైదరాబాదులో నివాసాల్లో కలిసి శ్రీ యాదాద్రి లక్ష్మీ ృ నరసింహా స్వామి వారి అభిషేక లడ్డూ ప్రసాదన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజ కార్తిక్, బ్రహ్మచారి

## యాదగిరి గుట్ట వార్త



## బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపిక విద్యార్థిని

ఆలేరు జులై 5 ప్రభాతవార్త



ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సుమయ్య బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపిక అయినట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఆమె ఎంపిక అయినట్లు తెలిపారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ,ఉపాధ్యాయులు సుమయ్యని సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు రెండు వేల రూపాయల నగదు పురస్కారం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లి,సోదరుడు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు..ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో ఈ సీటు సాధించగలిగానని సుమయ్య అన్నారు. 2024 25 విద్యా సంవత్సరంలో 542 మార్కులు సాధించి పాఠశాల ప్రథమంగా నిలిచింది.

## ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి



.ఆలేరు జులై 5 ప్రభాతవార్త

"జిల్లా వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ పాషూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. శనివారము ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన ఇండస్థలాల పట్టాలను ఇచ్చినప్పటి కి ప్లాట్ లను చూపించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను వెంటనే పరిష్కరించి జర్నలిస్ట్ లకు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ళ సిద్దులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్. నబి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెహందీ సంబరాలు

తుర్కపల్లి, జూలై 5 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం ఆశాడి ఉత్సవాల్లో భాగంగా మెహందీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మెహందీ తో అలంకరించుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు దైనందిక కార్యక్రమాల్లో కూడా ప్రావీణ్యం కలిగి ఉండాలని ఇలాంటి కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, శైలజ, లావణ్య, కల్పన, శిరీష ,స్వీటీ, కవిత ,నవనీత, రామ లీల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

తుంగతుర్తి. జులై 5. ప్రభాత వార్త

ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తున్నందున కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని దానికి అనుకూలంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు విజ్ఞప్తి చేశారు శనివారం మండలం లోని తుంగతుర్తి , వెంపటి గ్రామాల గ్రామపంచాయతీ వర్కర్లను , గ్రామీణ హమాలీ సిబ్బందిని కలిసి సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసి మాట్లాడుతూ 100 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడులను ముందుకు తెచ్చింది దీనివలన కార్మికులు 12 గంటల పనిని చేయాల్సి వస్తుందని కార్మిక వర్గానికి రావలసిన వసతులు ఆగిపోతాయని అన్నారు.ఐక్యత లేకుండా చేసేందుకు కుట్రలు చేయడం కోసమే ఈ కోడులను తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని విమర్శించారు .సామాన్యులపై భారాల మోపి కార్పొరేటు గుత్త సంస్థలకు పెట్టుబడిదారులకు వేలకోట్ల రాయితీలు ప్రకటించిందని అన్నారు .ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు



జులై 9న సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి .ఈ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయుట కోసం అన్ని ప్రజా సంఘాలు మద్దతు ఇస్తున్నందున కార్మికులు రైతాంగం సంఘటిత అసంఘటిత రంగా కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థ కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు .భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఎంతో ఉన్నదని ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు ఇచ్చిన చర్యలకు ప్రతిఘటనను ఉదృతం చేయాలని కోరారు . జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాసు ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ముత్తయ్య ,గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షుడు సింగల్ రావు ,యుగంధర్ ,సైదులు ,వెంకన్న ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల నాయకత్వంలో ప్రభుత్వాలు రావాలి

సూర్యాపేట టౌన్, జూలై 05, ప్రభాతవార్త:




నిరుద్యోగులు సంఘటితమై శాంతియుతమైన పోరాటం ద్వారానే నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమకారులు, డాక్టర్ పృధ్వీరాజ్ యాదవ్, అశోక అకాడమీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పాలకూరి అశోక్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల సాధనకై అనుములపురి జనార్ధన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శనివారం ఏర్పాటుచేసిన నిరుద్యోగ విద్యార్థి మహాసభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగులు సంఘటితం కావాలి తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని, గతంలో తెలంగాణ మహాసభ ఇక్కడి నుంచే ప్రారంభమైందని, బండి యాదగిరి లాంటి వాళ్ళు ఈ ప్రాంతం వారేనని గుర్తు చేశారు. నిరుద్యోగ విద్యార్థి మహాసభ ఇక్కడి నుంచే నాంది పలకటం హర్ష నీయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటుపరంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగులకు కల్పించి ఉద్యోగ కల్పనకు స్కిల్ డెవలప్మెంట్ కొరకు ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే రిటైర్మెంట్ కాల పరిమితిని 61 నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక విలవిలాడుతున్నారని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే అన్ని ఖాళీలను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల ప్రభుత్వాలు వచ్చినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని మండల్ కమిషన్ ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కాకుండా కేవలం 22 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని, మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సంజీవ్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు వేణు కుమార్, చామకూరి రాజు, జి.వి, గౌడ్, ఇంద్ర నాయక్, అర్జున్, దామోదర్ రెడ్డి, నరసింహ నాయక్,ఎల్, నాగేశ్వరరావు నాయక్,భద్రు,తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో స్వచ్ఛదనం పచ్చదనంపై వీడియో కాన్ఫరెన్స్

### .స్వచ్ఛదనం పచ్చదనం కార్యాచరణ పై మంత్రి దిశానిర్దేశం చేసిన. మంత్రి సీతక్క..

సూర్యాపేట జూలై 05 ప్రభాతవార్త:







వర్షాకాలం ప్రారంభమైందిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె మాట్లాడుతు .గత ఏడాది మనము ఆరు కోట్ల 90 లక్షల మొక్కలు నాటినట్టు మీరు నివేదించారు.నాటిన మొక్కల్లో ఎన్ని బతికాయో క్షేత్రస్థాయిలో పరిశీలించండి ,ఈసారి గత ఏడాది లక్ష్యానికి మించి ఏడు కోట్ల మొక్కలను నాటాలని,నిర్ణయించుకున్నాము నర్సరీలో దాదాపు తొమ్మిది కోట్ల మొక్కల వరకు సిద్ధం చేశామని తెలిపారు. వ్యవసాయానికి అనుబంధంగా మొక్కలు నాటి చెట్లు పెంచే కార్యక్రమానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. తాటి, ఈత, పండ్ల మొక్కలను నాటాలి, చెట్లను ప్రజలకు ఆదాయం గా మారిస్తే వాళ్లే వాటిని సాదుకుంటారని అన్నారు.గ్రామస్థాయిలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి ,దోమలు, అంటు రోగాలు రాకుండా నీటి నిలువనివారణకు డ్రైడేనునిర్వహించాలి. ఫాగింగు, బ్లీచింగ్ నిత్యం జరగాలి,డ్రింకింగ్ వాటర్ ట్యాంకులను ప్రతి పది రోజులకు ఒక సారి శుభ్రం చేయాలి,స్వచ్ఛదనం పచ్చదనం నివేదికను రోజువారీగా నివేదించాలని పేర్కొన్నారు. మొక్కలు నాటేందుకు గుంతలను సిద్ధం చేయాలి, ఇప్పటివరకు 50 శాతం గుంతలనే పూర్తి చేశారు. యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలి.స్వచ్ఛతనంపై పచ్చదనం పై అధికార్లు గ్రామాల్లో పర్యటించాలి.ప్రజలకు అందు బాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ పి రాంబాబు, డిఆర్డిఓ వివి అప్పారావు, డిపిఓ యాదగిరి,అదికారులు పాల్గొన్నారు.





## విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నూతనకల్.. జూలై 05 ప్రభాతవార్త



విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అన్ని రికార్డులను,ఫార్మసీ రూమ్, వ్యాక్సిన్ రూమ్ లను పరిశీలించి చూశారు.అనంతరం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో జరుగుతున్న రొటీన్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం ను పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సమయపాలన పాటించాలని సూచించారు.వారి వెంట డాక్టర్ సందీప్ కుమార్, హెచ్ ఏ నాగేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

తుంగతుర్తి. జూలై 5.ప్రభాతవార్త



సహకార దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయం లో సహకార జెండాను సొసైటీ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా దీదిదితీ డైరెక్టర్ గుడిపాటి సైదులు జెండాఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సొసైటీ అభివృద్ధికి పాడుపడాలని అన్నారు. సహకార సంఘం బలోపేతంతో రైతులందరికీ ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి దీదిదితీ బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ , అసిస్టెంట్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత ,సొసైటీ డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు,మజీదు, బిక్షం రెడ్డి, రామనరసమ్మ, ఇదప్పు, యాకయ్య, రవీందర్ రెడ్డి సొసైటీ ఇన్చార్జి కార్యదర్శి యాదగిరి, సొసైటీ మాజీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, మహేష్,ఉమేష్, రైతులు పాల్గొన్నారు.

## నేడు పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలు

తుంగతుర్తి . జులై 5. ప్రభాతవార్త

కేంద్రంలోని ప్రాంతీయ పశువైద్యశాల లో నేడు జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రాబిష్ టీకాలు ఇవ్వడం జరుగుతుందని ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ రవి ప్రసాద్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నేడు ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ టీకాలు వేయబడతాయని తెలిపారు

## కేసీఆర్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని పార్టీ శ్రేణు లు ప్రత్యేక పూజలు

తుంగతుర్తి . జులై 5. ప్రభాతవార్త

కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీఅధినేత కేసీఆర్ ఆరోగ్యం కోలుకోవాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యం త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో కి రావాలని అన్నారు కార్యక్రమంలో గోపగాని రమేష్ గౌడ్, గోపగానిశ్రీను, ఉప్పులనాగమల్లు, గోపగానివెంకన్న, వెంకటేష్, దశరథ, మల్లేష్, మహేష్ , ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు. ..

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు జగదీష్ రెడ్డి

*సూర్యాపేట టౌన్, జూలై 05, ప్రభాతవార్త:*

క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జి, జగదీశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఎస్ జి ఎం క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ తరహాలో ఇటీవల నిర్వహించిన సూర్యాపేట నియోజకవర్గ స్థాయి జేజేఆర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు అందజేసి మాట్లాడారు.ప్రథమ బహుమతి ఒక లక్ష రూపాయలు దాత సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ద్వితీయ బహుమతి 50 వేలు, దాతలు మన అమ్మ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సుధీర్ కుమార్, గొట్టిపర్తి శ్రీకాంత్, తృతీయ బహుమతి 30 వేల రూపాయలు దాత మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, గ్రౌండ్ స్పాన్సర్ దాత గుర్రం సత్యనారాయణ రెడ్డి లు దాతలు వ్యవహరించారు. ప్రథమ బహుమతి రాజేష్ జగదీష్ ఎలక్ట్రికల్స్, ద్వితీయ బహుమతి సీతారామ కన్వెన్షన్స్, తృతీయ బహుమతి ని సిటీ టాలెంట్ స్కూల్ కు క్రికెట్ క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. క్రికెట్ ప్రీమియర్ లీగ్ అల్పాహారం, భోజనం దాత గా బిఆర్ఎస్ యూత్ నాయకులు వెన్న రవితేజ రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్



నారాయణ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పిటిసి జీడి భిక్షం, మన అమ్మ ఆసుపత్రి వైద్యులు దాచేపల్లి సుధీర్ కుమార్, గొట్టిపర్తి శ్రీకాంత్, డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రవాదుల చెరలో మిర్యాలగూడ వాసి

### బాలిలో సిమెంట్ ఫ్యాక్టరీ అసిస్టెంట్ మేనేజర్ గా విధులు

### ఆందోళనలో తెలుగు వారి కుటుంబాలు

*మిర్యాలగూడ. జులై 5 ప్రభాతవార్త*




ఆఫ్రికా దేశం బాలిలో ఉగ్రవాదుల చెరలో మిర్యాలగూడ వాసి అమర లింగేశ్వర రావు ఉన్నారు. ఏపీలోని పల్నాడు జిల్లా మాచర్ల జమ్మలమడకకు చెందిన కూరాకుల అమరలింగేశ్వర రావు స్వ స్థలం కాగా మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి కి చెందిన వెంకట రమణని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం ఉన్నారు. కొంతకాలం కుటుంబం తో కలిసి మిర్యాలగూడ అశోక్ నగర్ లో నివాసం ఉన్న అమరలింగేశ్వర్ రావ్ కుటుంబం ప్రస్తుతం హైదరాబాద్ లో నివాసం ఉంటుంది. కాగా అమర లింగేశ్వ ర రావ్ వెస్ట్ ఆఫ్రికా మాలి ఖయోస్ ఏరియాలోని డైమండ్ సిమెంట్ ఫ్యాక్టరీలో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్నాడు. జులై 1న అల్కాయిదా అనుబంధ ఉగ్రవాదులు డైమండ్ సిమెంట్ ఫ్యాక్టరీ పై దాడి చేసి అమరలింగేశ్వరరావు సహా మరో ఇద్దరు తెలుగు వారిని కిడ్నాప్ చేశారు. ఏడాదికి రెండు పర్యాయాలు మిర్యాలగూడ, హైదరాబాద్ కు వస్తున్నట్లు పేర్కొన్న అమరలింగేశ్వర రావు తల్లి దండ్రులు వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి ్మ కుటుంబం ఆందోళన పడుతోంది. కేంద్ర ప్రభుత్వం స్పందించి తన కొడుకును క్షేమంగా విడిపించి భారత్ కి తీసుకురావాలని కోరుతున్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ పై అప్రమత్తంగా ఉండాలి

*నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 5*

విద్యార్థులు డ్రగ్స్ పై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని,'నషా ముక్త్ భరత్ అభియాన్' కమ్యూనిటీ ఎడ్యుకేటర్, మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి విద్యార్థులకు సూచించారు.శనివారం నార్కెట్పల్లి లోని మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర కళాశాల,మూసి ప్రాజెక్ట్ నందు 'నషా ముక్త్ భరత్ అభియాన్', 'మిషన్ పరివార్తన్ ' ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు.ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్,మత్తు పదార్థాల అలవాటు వల్ల జీవితం ఏవిదంగా పాడవుతుందో వివరించారు. యువకులు తమ లక్ష్యాలను చేరుకునేందుకు ఉత్తమమైన లక్షణాలను అలవారుచుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సుధాకర్,ఉపేందర్ రెడ్డి,భార్గవి,వీరయ్య, ప్రియాంక, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# వేద పాఠశాల విద్యార్థులకు విరాళం

*నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 5*



మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయం ఆవరణలో నిత్యం వేద పఠణం చేస్తూ ఆలయ ఆవరణాన్ని ఆధ్యాత్మికతతో పాటు ఎంతో ప్రశాంతతను చేకూరుస్తున్న హరిహర వేద స్మార్త పాఠశాలకి హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీ మరియు వారు కుటుంబ సభ్యులు వేద పాఠశాల విద్యార్థులు,పండితులు చేసుకునే స్వయంపాకానికి సదుపాయంగా ఉండేందుకు గాను రైస్ కుక్కర్ ,మిక్సీలను అందజేశారు.దాతల కుటుంబ సభ్యులకు వేణుగోపాలస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆశీస్సులు అందించారు.

# ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్

*నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 5*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ మరియు రెండు ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.అరుణప్రియ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహనతో పాటు స్వీయ బాధ్యతను గుర్తించేలా ప్రతివారం విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి,ఎన్ఎస్ఎస్ పిఓలు డా॥ఆనంద్,డా॥షరీఫ్,డా॥అనిత కుమారి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మృతులకు నివాళులు అర్పించిన రేగట్టె

*నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 4*

మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన వల్లూరి సత్తమ్మ మరియు ఒంటెపాక అనురాధ అనారోగ్యం తో మృతిచెందారు.నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, చెర్వుగట్టు తాజా మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణలు వారి మృతదేహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వీరు వెంట స్థానిక నాయకులు చీర యాదయ్య, దెండే లింగయ్య, మల్గా లింగస్వామి, మందుల కృష్ణయ్య,దాసోజు కోఠి, కనకలా సతీష్, బద్దుల శంకర్, బండమిది లింగస్వామి, గాదె లింగయ్య, కోక రామలింగయ్య,మేడి శంకర్, కొమ్ము అశోక్, దయ్యాలా శంకర్, కోక రామలింగయ్య,మర్రి నర్సింహా,గంద్రమళ్ళ యల్లయ్య తదితరులు నివాళులు అర్పించారు.




# నేనే త్వరలోమీ గ్రామానికి వస్తా సమస్యలు తెలుసుకుంటా

*మిర్యాలగూడ. జులై 5 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఏర్పాటు చేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉద్యోగ ఉపాధి కల్పన, పలు సమస్యల పరిష్కారం కొరకు గ్రామానికి చెందిన సుమారు వెయ్యి కుటుంబాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలిసేందుకు శనివారం కలెక్టరేట్ కు తరలి వెళ్లారు. ఆమెను కలిసేందుకు అనుమతి కోరిన గ్రామస్తులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఇంతమంది ఇక్కడికి రావడం కంటే వీలైనంత త్వరలో నేనే మీ గ్రామానికి వచ్చి, మీ సమస్యలు తెలుసుకుంటా.. వాటి పరిష్కారానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతులోతు శ్రీను నాయక్, సామాజికవేత్త కొండ లక్ష్మణ్ గౌడ్, నాలి నాగరాజు, వెంకటేశ్వర్లు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. ఐ నరేష్ కు సన్మానం.

*త్రిపురారం.ప్రభాతవార్త:*



త్రిపురారం మండల నూతన ఎస్ ఐ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కైగూ రి నరేష్ ను ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ ఆధ్వర్యంలో బారాస నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నరేష్ ని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అందరి సహకారం అవసరమని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తానన్నారు. ఆయన వెంట డిసిసిబి డైరెక్టర్ దానవత్ జయరాం నాయక్, బారా స మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, మాజీ ఎంపీటీసీ మజ్జిగపు వెంకట్ రెడ్డి, నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, పా క్స్ డైరెక్టర్ గా శీరాం నాయక్ తదితరులున్నారు.

# విద్యుత్ వెలుగులు కరువైన విద్యానగర్ కాలనీ.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా సమీపంలోని విద్యానగర్ కాలనీకి గత పది రోజులుగా విద్యుత్ వెలుగులు కరువైనట్లు స్థానికులు వాపోయారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు పలు విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహం, సహకార కార్యాల యం,వ్యాపార, వాణిజ్య సముదాయాలు, సుమారు 100 కుటుంబాలు గల ఈ కాలనీకి విద్యుత్ సరఫరా లేక పది రోజులవుతున్న విషయం సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ వారు సమస్యను పరిష్కరి ంచకపోవడంతో తాము చీకట్లో ఉంటున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ప్రధానమైన విద్యుత్ ఉపకేంద్రం ఉన్నప్పటికీ నిత్యం పలు అవసరాలకు విద్యుత్ దీపాల వెలుగులు ప్రసరించకపోవడంతో విష పురుగులు, పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొన్నారు.

## విద్యార్థులు యూపీఎస్సీ పరీక్షల పై అవగాహన పెంచుకోవాలి

చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త




యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ సాహితీవేత్త, మోటివేటర్ బడుగు శ్రీరాములు తెలిపారు. చౌటుప్పల్ పురపాలికలోని బాలికల గురుకుల కళాశాలలో శనివారం పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ హెచ్ స్మిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బడుగు శ్రీరాములు మాట్లాడుతూ జ్ఞాన వికాసానికి పుస్తక పఠనం మేలు చేస్తుందని, భారత అత్యున్నత ఉద్యోగార్జనకై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష విధానములో ఉన్న మౌలిక అంశాల స్వరూపాన్ని విద్యార్థులకు తెలియపరిచారు. నీట్, ఐఐటి ప్రవేశ పరీక్షల పైన మాత్రమే అవగాహనను కలిగి ఉంటున్నారు. అంతకంటే గొప్ప అంశమైన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షా విధానములు తెలియక అది మన వలన కాదనే సంకల్పంతో ఉంటున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు యూపీఎస్సీ పరీక్షలపై అవగాహన కలిగించి ఆచరించే విధంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి పిఎస్విజి ఫౌండేషన్ కృషి చేస్తుందని, అందులో భాగంగానే యుపిఎస్సి స్టడీ మెటీరియల్ ని గ్రంథాలయం కొరకు విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపల్ కు అందజేయడం గొప్ప విషయం అన్నారు. మనిషి మర మనిషికి దాసుడు కాకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎస్ విజి ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ ను వెలికి తీయడానికి ఈ స్టడీ మెటీరియల్ దోహదపడుతుందని, యుపిఎస్సి పరీక్ష విధానములోని మెలుకువలను నేర్పడానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్స్ చేత ప్రోత్సాహక తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ స్మిత మాట్లాడుతూ కళాశాల విద్య నుండి యుపిఎస్సి పరీక్షలలోని అంశాలు విద్యార్థులు తెలుసుకున్నట్లయితే తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాల నుండి ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు గా ఎంపిక అవుతారని పేర్కొన్నారు. కళాశాల ఏటీపి హేమ, కళాశాల విద్యార్థులు, యుపిఎస్ సి కి శిక్షణ తీసుకుంటున్న హారిక, వాణి, అక్షయ లు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు ఎత్తివేత కుట్రను ఉపసంహరించుకోవాలి

చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త

ప్రభుత్వం ఇంటర్ బోర్డు ఎత్తివేత కుట్రను ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇకనుంచి పదవ తరగతి, ఇంటర్ వరకు ఒకే విధానం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, దీనిలో భాగంగా ఇంటర్ బోర్డును ఎత్తివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రక్రియ మొత్తం కార్పొరేట్ విద్యా సంస్థలకు లాభం చేకూర్చుతుందని, ఇప్పటికే కార్పొరేట్ విద్యాసంస్థల వల్ల గ్రామీణ



ప్రాంతాల్లో మొత్తం విద్యా వ్యవస్థ కూలిపోవడంతో పాటు పట్టణ ప్రాంతాలలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన సందర్భంలో ఇలాంటి అనాలోచిత నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని, ఈ ప్రక్రియ పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్షం నిర్వహించాలన్నారు. ఎన్నో ఏళ్లుగా విద్యాసంస్థల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యా కమిషన్ ఏర్పాటు కేవలం నామమాత్రంగా జరిగిందని, ఇంతవరకు ఆ కమిషన్ కార్యకలాపాలు, విధి నిర్వహణ ఎక్కడ కూడా జరగడం లేదని, క్షేత్రస్థాయిలో పాఠశాలలో నెలకొన్నటువంటి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కృష్ణ కోరారు.

## విద్యాసంస్థలు, ఆశ్రమాల సందర్శనలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

రామన్నపేట, జూలై 5 ప్రభాతవార్త



గ్యాస్ సంస్థలు ఆశ్రమాలు కెప్టెన్ సెంటర్లలో ఆకస్మిక సందర్శనలు ప్రణాళిక బద్ధంగా, షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి. సబిత సూచించారు. శనివారం కోర్టు హాలులో జరిగిన లీగల్ కమిటీ సెల్ సభ్యుల రివ్యూ సమావేశంలో వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ఆకస్మిక సందర్శనలు చేపట్టి సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార దిశగా రిపోర్టులు తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురుమేటి యాదయ్య, కే .కల్పన, కోక సబిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

మిర్యాలగూడ. జూలై 5 ప్రభాతవార్త:



నిత్యం ప్రజలతో మమేకమై వారి ఆదరాభిమానాలతో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పదవులతో పని లేకుండా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )సహకారంతో వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని 20 వార్డు తాజా మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో గల కోదండ రామాలయం ఎదురుగా ఉన్న విద్యుత్ నియంత్రిక వల్ల భక్తులు తరచూ ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై గత పదేళ్ల గా గత పాలకులకు చెప్పినప్పటికీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే బిఎల్ఆర్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించిన ఆయన సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్ నియంత్రిక సమస్యను పరిష్కరించారని అందుకు వార్డు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. వార్డు ప్రజలందరూ రాజకీయాలకతీతంగా వార్డు అభివృద్ధికి పని చేస్తున్న బి ఎల్ ఆర్ కు బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, తదితరులు ఉన్నారు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

### ఏ ఈ అమర్ సింగ్ నాయక్

మిర్యాలగూడ. జూలై 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం యాద్గర్పల్లి గ్రామంలో కొత్త సబ్ స్టేషన్ 33కేవీ లైన్ ఎరెక్షన్, ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ ఎరెక్షన్ పనులో భాగంగా ఆదివారం ఇండస్ట్రియల్ ఫీడర్ 2,3 పరిధిలో ఉన్న సూర్య, వసుంధర, మహాలక్ష్మి ృ, ఆర్ ఎస్ వి కామోడిటీస్ మిల్లులకు ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఏ ఈ బి.అమర్ సింగ్ నాయక్ శనివారం తెలిపారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ అసౌకర్యానికి సహకరించలని కోరారు.

## అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాస జనతా రెడ్డి జన్మదిన వేడుకలు

..నూతనకల్.. జులై 05 ప్రభాత వార్త



..సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాస జనతా రెడ్డి జన్మదిన వేడుకలను అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ జనతా రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ప్రజాక్షేత్రంలో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరివి గంగయ్య యాదవ్, బొల్క సైదులు యాదవ్, మూడ్ మోహన్ నాయక్, లావణ్య శ్రీధర్ నాయక్, ఇరుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా డాక్టర్ మురళీధర్

తిరుమలగిరి జూలై 5 ప్రభాతవార్త.



లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన బాడీని ఎన్నుకోవడం జరిగినది తిరుమలగిరి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండాల మురళీధర్ వైస్ ప్రెసిడెంట్ గా టీ లక్ష్మణ్ గణేష్ సెక్రెటరీగా రమేష్ నాయక్ జాయింట్ సెక్రెటరీగా యాదగిరి కోశాధికారిగా సుందర్ బుక్క శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం లైన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ లైన్స్ లో ఆధ్వర్యంలో పేదలకు సేవ చేసే కార్యక్రమాలు చేయాలని క్లబ్బులు అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు ఇలాంటి అవకాశం దక్కినందుకు నేను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. క్లబ్ ను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లి క్లబ్ కు మంచి పేరు తెస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను అని చెప్పారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ కోటాచలం సురేందర్ రెడ్డి హరికృష్ణ రెడ్డి లక్ష్మీ నరసింహారావు రాజేందర్ రెడ్డి కందుకూరు లక్ష్మయ్య రామచంద్ర గౌడ్ మంద పద్మా రెడ్డి సోమేష్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నవారు

## మొహరం పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

బొమ్మలరామారం జూలై 5 ప్రభాతవార్త :



మొహరం పండుగ సందర్భంగా శనివారం మండలంలోని నాగినేనిపల్లి తూముకుంట గ్రామాలలో ఉన్న సవారిల దగ్గర వెళ్లి దట్టికట్టి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత మొహరం పండుగను గత ప్రభుత్వాలు నిరక్ష్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామాలలో సవారిలు ఉండే స్థలంలో కొత్తగా షెడ్డు కు నిధులు కేటాయిస్తున్నామని ఆయన అన్నారు... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లేశం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేం నరేందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిడి జంగారెడ్డి. యూత్ కాంగ్రెస్ నాయకులు రామిడి శ్రవణ్ రెడ్డి మరియు ఆయా గ్రామం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికల్యాణోత్సవం

*సూర్యాపేట జూలై 05 ప్రభాతవార్త:*

ఆషాఢమాస స్వాతీ నక్షత్రం సందర్భంగాచివ్వేంల మండల పరిధిలోని ఉండ్రగొండ లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామివారికి శ్రీదేవి ,భూదేవి దేవేరులతో అత్యంత వైభవంగా కల్యాణోత్సవం శ్రీమాన్ అరవిందాచార్యులవారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీ కృష్ణమాచార్యుల వారి సహకారంతో కన్నుల పండువగా జరిపించారు. వివిధ ప్రాంతాల నుండి పదిమంది దంపతులు కల్యాణం లో పాల్గొన్నారు.కల్యాణానంతరం వచ్చిన భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ వారు తీర్థప్రసాదాలతోపాటు సుమారు 200 ల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశినారు.కమిటీ కోశాధికారి కృష్ణమోహన్ మాట్లాడుతూ రేపు అనగా 662025 ఆదివారం తొలిఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం మరియు శ్రీ స్వామివారికి తులసీ దళార్చన జరుగుతుంది.కావున భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ధన్యులు కావలసినదిగా కోరినారు.

# మొహర్రం.. వీరత్వానికి ప్రతీక

### పల్లెల్లో పీర్ల పండుగగా ప్రసిద్ధి

### ఇమామ్ హుస్సేన్ వీరమరణాన్ని స్మరించుకుంటూ పీర్ల పండుగహిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నంగా గ్రామాల్లో సవార్ల సందడి ఇమామ్ హుస్సేన్, హస్సేన్ త్యాగగాథలు చిరస్మరణీయం

### నేడే మొహర్రం పండుగ

*చిట్యాల రూరల్, జూలై 05, ప్రభాతవార్త :*



ధర్మం కోసం ప్రాణత్యాగానికి కూడా వెనుకాడకూడదన్న సందేశాన్ని ప్రతిధ్వనించే పవిత్ర మాసమే మొహర్రం. ముస్లింలు ఆచరించే హిజ్రీ సంవత్సరానికి ఇది ప్రారంభ మాసం. ఈ నెలలో ఇస్లాం మత ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అలైవ సల్లం మనవడు ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు, కుటుంబ సభ్యులు ధర్మరక్షణ కోసం కర్బలా యుద్ధంలో వీరమరణం పొందిన ఘటనలు చారిత్రాత్మకంగా నిలిచాయి. వారి త్యాగాలను స్మరించేందుకు ముస్లింలు పీర్లను కొలువుదీరుస్తారు. పీర్ల కొట్టాల్లో సవార్ల రూపంలో వీరుల గాథలను గుర్తుచేస్తూ ప్రార్థనలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేడు మొహర్రం సందర్భంగా ప్రభాతవార్త ప్రత్యేక కథనం. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో హిందూ ముస్లిం సోదరత్వానికి చిహ్నంగా పీర్ల పండుగగా ఈ మొహర్రం జరుపుకుంటారు. సాంప్రదాయబద్ధంగా శోకాన్ని వ్యక్తపరిచే కార్యక్రమాల్లో ఇస్లాం మతస్థులు పాల్గొంటారు. శరబత్, మలీద ముద్ద, రోటీ వంటి పదార్థాలను పంచిపెట్టడం ఈ పండుగలో ముఖ్యమైన ఘట్టం. ఈ సందర్భంగా సామరస్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఇమామ్ హుస్సేన్, హస్సేన్ త్యాగగాథలు కొత్త తరం మదిలో నిలవాలన్నది ప్రజల ఆకాంక్ష.

## ధర్మం కోసం ఇమామ్ హుస్సేన్ త్యాగగాథ

ఇస్లాం మతంలో న్యాయపాలనకు మార్గదర్శిగా నిలిచిన మహమ్మద్ ప్రవక్త అనంతరం హజ్రత్ అబూబకర్ సిద్ధిఖ్, అలీ, ఉమర్ వంటి ఖలీఫాలు ప్రజాస్వామ్య విలువలకు తగిన విధంగా పాలన సాగించారు. అయితే 61వ హిజ్రీలో రాజ్యాధికారం యజీద్‌కి అప్పగించడమే మతతత్వానికి విరుద్ధమని భావించిన మహాన్ వ్యక్తి ఇమామ్ హుస్సేన్ ధర్మాన్ని కాపాడేందుకు, ప్రజల హక్కుల కోసం ఆయన గళమెత్తారు. హుస్సేన్‌ను కర్బలా మైదానానికి పిలిచి ఆయనతో పాటు 72 మంది బంధువులను నిర్బంధించారు. నాలుగు రోజులపాటు నీళ్ల లేకుండా వేధించారు. పసిపిల్లలు, మహిళలు ఆకలితో అలమటించారు. అయినా ధర్మబాధ్యత నుంచి వెనకడుగు వేయలేదు. పదిరోజులపాటు సాగిన యుద్ధంలో చివరిరోజైన యౌమే ఆషూరా నాడు, నమాజ్‌లో భాగంగా సజ్దా చేస్తున్న హుస్సేన్‌ను శత్రు సేన శిరచ్ఛేదం చేసింది. ఆయన తలతో ఊరేగింపు నిర్వహించడం చారిత్రక దారుణత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సంఘటన స్మృతిగా షియా ముస్లింలు మొహర్రం నెలను శోకమాసంగా పాటిస్తారు. పీర్ల ఊరేగింపులు, మాతం, శరీరంపై గాయాలు చేసుకుంటూ చేసిన ఆచారాలు అన్ని హుస్సేన్ త్యాగాన్ని స్మరించే విధానాలు. ఈనెలలో 9వ, 10వ తేదీల్లో ఉపవాస దీక్షలు నిర్వహించి, ఆయనకు నివాళులర్పిస్తారు. ఈ నెలలో శుభకార్యాలు నిర్వహించరు, కొత్త బట్టలు ధరించరు.ఇమామ్ హుస్సేన్ ధైర్యం, ధర్మనిష్ఠ మానవతా విలువలకు ఆదర్శంగా నిలుస్తాయి. మొహర్రం నెల ఆయన త్యాగానికి అక్షరసత్యంగా నిలిచే స్మృతిచిహ్నం. ఇది మత పరమైన సంఘటన కాదు.. సమసమాజ స్థాపన కోసం జరిగిన పునీతమైన పోరాటం.

## రెండు రోజుల ఉపవాసంఏడాది పాపాలు

## తొలగుతాయని నమ్మకం

రంజాన్ ఉపవాసాల తరువాత అంతటి నియమనిష్టలు, కఠినమైన ప్రాధాన్యత కలిగిన ఉపవాసాలుగా మొహర్రం తొమ్మిదో రోజు, పదో రోజు. ఆరోజుల్లో వీలుపడని వారు పదో రోజు, 11వ రోజు ఉపవాసాలను పాటిస్తారు. ఈ ఉపవాసాలను పాటిస్తే ఒక ఏడాదిపాటు చేసిన పాపాలు మన్నించబడతాయని విశ్వసిస్తారు. ఈ ఉపవాసాల ద్వారా ఇమామ్ హుస్సేన్ ధైర్యం, త్యాగాన్ని గుర్తుచేసుకోవడమే కాక, వ్యక్తిగత ఆత్మశుద్ధి, ధార్మిక నిబద్ధతకు ప్రాధాన్యం ఇస్తారు. ఇదే సమయంలో కర్బలా ఘటనలో జరిగిన దుర్విషయాలను తలచుకుని జ్ఞాపకాలుగా దీక్షను ఆచరిస్తారు.పది రోజుల పాటు ముస్లింలతో పాటు హిందువులు సైతం భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహిస్తారు. పీర్లను ప్రతిష్టించిన అషుర్ ఖానా ముందు గుండ్రంగా అలావా నిర్మించి, అందులో అగ్ని గుండాలు ఏర్పాటు చేస్తారు. చుట్టూ అసైదులా... అసైదులా... అంటూ ఆలావా చుట్టూ ఆటలు, నృత్యాలు చేస్తారు. కాళ్లకు గజ్జెలు కట్టుకొని, పీర్లను ఎత్తుకొని, ఊదు పొగ వాసనతో భక్తిపరవశ్యంతో గ్రామాల్లో సందడి చేస్తారు.

## మతసామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగ

సంతాప దినాలు ముగిసిన అనంతరం పీర్లను గ్రామంలోని ప్రధాన వీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగించి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. చాలా గ్రామాల్లో ఈ ఊరేగింపు వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా, కులమతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు కలిసి జరుపుకునే మొహర్రం పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రజలంతా ఒకే తాటిపై కలిసి ప్రార్థించటం, పీర్లకు మొక్కులు చెల్లించటం, ఊరేగింపులో పాల్గొనడం ఈ పండుగ ప్రత్యేకతగా నిలుస్తోంది.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ఎం .హనుమంతరావు

*భువనగిరి, జులై 6 ప్రభాతవార్త:*



రెవెన్యూ సదస్సు, భూభారతి, కొత్త రేషన్ కార్డులు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరా రెడ్డి లు రెవిన్యూ డివిజనల్ అధి కాం ులు, మండల జూమ్ మీ టింగ్ ద్వారా సమీక్షి ంచారు. జిల్లాలో ఇప్పటి వరకు రెవెన్యూ సదస్సులో జిల్లాలో మొత్తము 17 మండలాల్లో 301 రెవెన్యూ గ్రామాల్లో 14,918 దరఖాస్తులు వచ్చాయని. వాటిలో 4203 దరఖాస్తులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని. 1819 దరఖాస్తులను డిస్పోజల్ కాగా, 361 దరఖాస్తులను అధికారులు అంగీకరించారు. ఈనెల 8వ తారీఖున విచారణ పూర్తి చేసి, జూలై 31 లోగా దరఖాస్తులపై పూర్తి విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూభారతి కింద 3129 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి, వీటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని తహసీల్దార్, ఆర్డీవోలను ఆదేశించారు. జిల్లాలో కొత్తగా 10690 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. మరో 651 దరఖాస్తులు విచారణ కొనసాగుతుందని ఈనెల 10వ తేదీ వరకు కొత్త రేషన్ కార్డులను పరిష్కరించాలని ఆగష్టు, 14 తేదీ వరకు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేయాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబంలో ఎవరైనా పెద్దలు చనిపోయిన పక్షంలో రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతుందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 626 దరఖాస్తులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ జూమ్ మీటింగ్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు,మండల తాసిల్దార్లు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల కళాశాల లను ఆకస్మికంగా తనిఖీ.

*సూర్యాపేట జూలై 05 ప్రభాతవార్త:*



విద్యార్థులకి మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం సూర్యాపేట మండలం బాలేంల లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బియ్యం నాణ్యత పరిశీలించారు.,అలాగే స్టాక్ వివరాలు, కూరగాయలు, వంట సామాగ్రి పరిశీలించారు. వంట గదుల నందు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## బాల సదనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

*నల్లగొండ ప్రభాతవార్త జూలై 5:*

నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ రహదారిలో కోటి 34 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాల సదనం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శనివారం ఆమె బాలసదనం నిర్మాణ పనులను పరిశీలించారు. బాలసదనం ఆవరణలోకి వర్షపు నీరు రాకుండా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని అన్నారు.బాల సదనం పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ బాలసదనంలో అదనపు బ్లాకులనిర్మాణానికి గాను 60 లక్షల రూపాయల అదనపు బడ్జెట్ కావాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి జిల్లా కలెక్టర్ ను కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆమె ఆదేశించారు. నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముజాబ్ అహ్మద్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.


## వైభవంగా సుదర్శన హోమం

మేళ్లచెరువు జూలై 5 ప్రభాతవార్త



శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండరామాలయంలో శనివారం సందర్భంగా సుదర్శన హోమములు, అభిషేకములు, శ్రీవిష్ణు సహస్రనామపారాయణములు, అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్ట ర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం



మేళ్లచెరువు జూలై 5 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాధారం గ్రామంలో శనివారం పురవీధుల పరిశుభ్రత, మురికి కాలువల పరిశుభ్రత, పారిశుద్ధ్యపు శానిటేషన్ పనులు, నర్స రీలు, పల్లె ప్రకృతివనములను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, పురవీధులు, మురికి కాలువలు పరిశుభ్రత, ఇంటి ఆవరణలో పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను శ్రద్ధగా పాటిస్తే దోమలను పూర్తి స్థాయిలో నివారించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లల్లో, ఇండ్ల ముందు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డితోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపురాజు రామచందర్‌రావుకు సన్మానం



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త

రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నారపురాజు రామచందర్‌రావును శనివారం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాల యంలో హుజూర్‌నగర్ బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోదాడ ప్రాంతానికి చెందిన రామచందర్‌రావుకు రా ష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినం దుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జాతీయ నాయకులు అమిత్ షా, ఇతర ముఖ్య నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నారపురాజు రామచందర్‌రావు నాయకత్వంలో తెలంగాణలో పార్టీ బలోపేతమై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చాలి

మేళ్లచెరువు జూలై 5 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గల సమావేశం హాల్‌లో శనివారం జరిగిన బిఎల్‌వో బూత్ లెవల్ అధికారుల అవగాహన శిక్షణ సదస్సు లో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ బిఎల్‌వోలు ప్రతి ఇంటికి శ్రద్ధగా వెళ్లి 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని, ఓటర్ల జాబితాల పరిశీలన నిష్పక్షపాతంగా సమర్ధవంతంగా నిర్వహించాలని ఓటర్ల జాబితాలలో పేర్లు, వారి వివరాలు, చిరునామా, లింగము, ఫోటోలు తదితర అంశాలలో ఏమైనా పొరపాట్లు ఉన్న ఎడల వాటిని సవరించాలని,



వివాహంతో వచ్చిన కొత్త కోడళ్ల పేర్లను నమోదు చేయాలని, కూతుళ్ల వివాహంతో అత్తవారింటికి వెళ్లిన వారి ఓట్లను ఆ ప్రాంతానికి బదిలీ చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా లలో సవరణకు 6 మరియు 7మరియు 8 ఫారాలను తగు జాగ్రత్తగా నింపాలని, రాజ్యాంగంలో ఓటుహక్కు చాలా విలువైనదని, ముఖ్యమైందని అన్నా రు. ఓటర్ల జాబితాల పరిశీలనలో, సవరణలో బిఎల్‌వోలదే ముఖ్యమైన, కీలకమైన బాధ్యత అని అన్నారు. ఓటర్ల జాబితాల పరిశీలన, నూతన ఓటర్ల నమోదు, సవరణలు, దిద్దుబాట్లు ఫారాలను నింపే విధానం, ఎన్నికల నిర్వహణ అనేక విషయముల గురించి మాస్టర్ ట్రైనీలు కె.సైదులు, ఎం.సందీప్‌లు సుదీర్ఘంగా వివరంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ సదస్సులో అధికారులు లూనావత్ శ్రీధర్‌నాయక్, రామిడి జానకిరాంరెడ్డి, హసావత్ సుశీల, మహ్మద్ మోషన్ బాబా, తోకల వెంకటేశ్వర్లుతోపాటు అన్ని గ్రామాలకు చెందిన 43 మంది బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## కార్మికులకు సిపిఐ, సిపిఎం, టిడిపి పార్టీల పిలుపు

గరిడేపల్లి, జూలై 5, ప్రభాతవార్త :

ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మండల సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, మండల టిడిపి అధ్యక్షులు కీసర నాగయ్యలు కోరారు. గరిడేపల్లి లోని ఎమ్మెస్ భవన్ లో మండల టిడిపి అధ్యక్షులు కీసరి నాగయ్య అధ్యక్షతన శనివారం జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 9వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెలో మండలంలోని కార్మికులు రైతులు అండ్ వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. కేంద్రంలో బిజెపి



రెండవసారి అధికారులకు వచ్చిన అనంతరం మతతత్వ ఎజెండాను అమలు చేస్తుందన్నారు. దేశ సంపదను డ్యూటీ చేస్తూ పెట్టుబడిదారులకు లాభం చేకూరే విధంగా పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా పార్లమెంటులో తమకున్న బలంతో చట్టాలను రద్దు చేశారని విమర్శించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఎరువుల ధరలను పెంచుతూ దానికి అనుగుణంగా ధాన్యం ధరలను పెంచకపోవడం తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ నిరసనగా కార్మికుల, కర్షకుల హక్కులను కాపాడేందుకు ఈనెల 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు కర్షకులు సమ్మె చేస్తున్నారని ఈ సమ్మెలో అందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, బొల్లేపల్లి శ్రీనివాస్, మండల ఏఐటీయూసీ అధ్యక్షులు బెజ్జం రమేష్, ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, మండల కార్యవర్గ సభ్యులు కొండూరు వెంకటరెడ్డి, ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త

జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శనివారం సీపీఎం పార్టీ కార్యాలయంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అధ్యక్షతన జరిగిన ఐక్య కార్మిక సంఘాల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ 1991లో భారతదేశంలో ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలు ప్రవేశపెట్టేందుకు దేశవ్యాప్తంగా 22 కార్మిక దేశవ్యాప్త నిరసన సమ్మెలు జరిగాయన్నారు. రాను రాను దేశంలో ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని వా రు అన్నారు. జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు 11 కార్మిక సంఘాలు



పిలుపునిచ్చాయని, ఈ సమ్మె గత సమ్మెల కంటే భిన్నమైందన్నారు. కార్మి క వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్‌లను బ్రిటిష్ కాలంలో ఉన్న కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలుగా అమలు చేయడానికి ప్రయత్నం జరు గుతుందన్నారు. ఇందులో 8 గంటల పని విధానం రద్దు చేసి 12 గం.ల పని విధానం అమలు చేయడానికి ప్రయత్నం జరుగుతుందని, అలాగే సమ్మె చేసే హక్కును రద్దు చేయడానికి ప్రయత్నం జరుగుతుందని, ఈ నిర్ణయాలన్నింటిని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. చట్టాలు ఎన్ని మారినా కార్మికులకు కనీస వేతనం, ఆరోగ్య భద్రత, ప్రమాదబీమా వంటివి అందరికీ అందుబాటులో లేకుండా పోయా యన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ సమ్మెలో అన్ని కార్మిక సంఘాల నాయకులు, కా ర్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం నాయకులు పోటు లక్ష్మణ్‌రావు, కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్య దర్శి కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సే న్, రైతుసంఘం జిల్లా నాయకులు రేపాకుల మురళి, కెవిపిఎస్ జిల్లా నాయకుడు తుమ్మకొమ్మ యోనా, అరుణోదయ సాంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, నాయకులు మీసాల వీర బాబు, పాశం వీరబాబు, గొబ్బి అబ్రహాం, నకినబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్థులు కావాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, మున్సిపాల్టీ పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్‌లు అన్నా రు. పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థుల కు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అందరు విధిగా మొక్కలునాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలన్నారు. దీంతోపాటు ప్లాస్టిక్ వాడకాన్ని నిషే ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



డీన్ ప్రేమ్‌సాగర్, ప్రియాంక, ఆశాజ్యోతి, సతీష్, రమాదేవి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లీ, కొడుకు మృతి

*కట్టంగూర్, జులై 5, ప్రభాతవార్త :*



రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకు మృతిచెందారు. ఈ విషాద సంఘటన నల్లగొండ జిల్లా కట్టంగూర్ గ్రామ శివారులో శనివారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన పిట్టల శంకరమ్మ (45), ఆమె కుమారుడు రజినీకాంత్ (26) బైక్‌పై నకిరేకల్ మండలం ఒగోడు గ్రామంలో బంధువు దశదిన కార్యక్రమానికి హాజరయ్యారు. తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో కట్టంగూర్ గ్రామ శివారులో రోడ్డుపై నిలిపిన ట్రాలీ లారీని వెనుక నుండి ఢీకొట్టాడు. దీంతో రజినీకాంత్ అక్కడికక్కడే మృతిచెందగా, శంకరమ్మ తీవ్రంగా గాయపడింది. చికిత్స కోసం నార్కట్‌పల్లి కామినేని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

## మావోయిస్టుల పేరు మారో లేఖ వైరల్

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాకర్ వార్త,*

మావోయిస్ట్ పార్టీ తెలంగాణా రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటన చక్కర్లు కొడుతోంది. మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు లొంగుబాటుపై వస్తున్నా వార్తలు అవాస్తవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. దామోదర్ లొంగి పోతాడనే మీడియా వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నది ఆ లేఖ సారాంశం.పోలీసులే ఉద్దేశపూర్వకంగా ఈ దుష్ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలు ఆ లేఖలో ఉన్నాయి.. దామోదర్ లొంగి పోతున్నట్లు, ఎన్కౌంటర్ లో చనిపోయినట్లు గతంలో కూడా అనేకసార్లు ప్రచారం చేశారన్నారు. విప్లవ ప్రజలను గందరగోళపరచడానికి మానసిక యుద్ధంలో భాగంగా ఈ దుష్ప్రచారం జరుగుతోందని లేఖలో పేర్కొన్నారు. కాగా తమ పార్టీ పేరుతో మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటనతో తమకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు.ఆపరేషన్ కగార్ అంశంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ వైఖరిని వెల్లడైందని,ఆపరేషన్ కగార్ ను తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని అన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశాల కరపత్రాల విడుదల.

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

జవహర్ నవోదయ విద్యాలయంలో 202627 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి తన ఛాంబర్లో ప్రిన్సిపాల్ బి.పూర్ణిమతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదువుతూ మే 1, 2014 నుండి జూలై 31, 2016 మధ్య జన్మించిన విద్యార్థులు ఎంపిక పరీక్షకు అర్హులు అన్నారు.వరంగల్ మామూనూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 202627 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు 13 డిసెంబర్ 2025 నాడు ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుందని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3, 4వ తరగతులు చదివి ఉండాలన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు జూలై 29వ తేదీలోగా ఆన్‌లైన్‌లో www.navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు హెల్ప్ లైన్ 9110782213, 7993263431 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గిరిజనులకు అందాలి

**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజన ప్రజానీకానికి అందేలా చర్యలు తీసుకోవాలని బూరుగుపేట టిఆర్ఎస్ నాయకులు, మేకల చంద్రమోళి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ, గిరిజనులు ఆర్థిక సామాజిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. గిరిజన రైతులకు ఉచితంగా విత్తనాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన గిరిజనులందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా కొరత ఏర్పడిందని యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# విశిష్ట పర్వదినం.. తొలి ఏకాదశి

- శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజు
- శ్రీహరికి యోగనిద్ర ప్రారంభం
- తొలి ఏకాదశి.. భక్తి, భగవద్భావనకు ప్రతీక
- ఆలయాల్లో విశేష పూజలు - చాతుర్మాస్య వ్రతాలు శుభారంభం
- పేలాల నైవేద్యానికి ప్రాముఖ్యత
- రైతులు పంటల పట్ల ఆశలతో ప్రత్యేక పూజలు
- నేడు హిందువుల తొలి పండుగ



*చిట్యాల రూరల్, జులై 05, ప్రభాతవార్త:*

భక్తులకు ఆధ్యాత్మికతను, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించే హైందవుల తొలి పర్వదినం తొలి ఏకాదశి. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల్లో ఆషాఢ శుక్లపక్ష ఏకాదశి, భక్తుల దృష్టిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. దీనిని శయన ఏకాదశి, హరివాసరం, పేలాల పండుగ అనే పేర్లతో పిలుస్తారు. భక్తిశ్రద్ధలతో ఈ తిథిని ఘనంగా జరుపుకునేందుకు ఆలయాల్లో విశేష ఏర్పాట్లు చేస్తున్నారు. పురాణాల ప్రకారం ఈ రోజు నుంచి శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై యోగనిద్రలోకి వెళ్తాడు. ఆయన శయనించిన ఈ నలభై రోజుల కాలాన్ని చాతుర్మాసం అంటారు. దీన్ని పురాణ ప్రామాణికతతో పాటే, శ్రమ, నియమ నిష్ఠల ఆచరణ కాలంగా భావిస్తారు. భక్తులు ఈరోజు నుంచి చాతుర్మాస వ్రతాలు, గోపద్మ వ్రతం వంటి ఉపవాస నియమాలు చేపట్టి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు ఆచరిస్తారు.

ఈ సందర్భంగా భక్తులు ఉదయం సూర్యోదయానికి ముందే శ్రీహరికి పూజ నిర్వహించడం, పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి చక్కెర పొంగళి లేదా పేలాల పిండి నైవేద్యంగా సమర్పించి కర్పూర హారతులు ఇవ్వడం సంప్రదాయం. విష్ణుమూర్తి ప్రతిమకు తులసి దళాల అలంకరణ విశేషంగా ఉంటుంది. వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఎక్కాహం (24 గంటల భజనలు) నిర్వహిస్తారు.

### పేలాల పిండి నైవేద్యానికి ప్రాముఖ్యత

తొలి ఏకాదశి రోజున నైవేద్యంగా సమర్పించే పేలాల పిండి ఆరోగ్యానికీ, సంప్రదాయానికీ ప్రతీకగా భావించబడుతుంది. ఇది శ్రీహరికి ప్రీతి కరమైనదే కాదు, పితృదేవతలకూ ఇష్టమైనదని పెద్దలు చెబుతారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను స్మరించుకునే తరుణంగా ఈ నైవేద్యం ఒక జ్ఞాపకంగా నిలుస్తుంది. వర్షాకాల ప్రారంభంలో శరీరానికి అవసరమైన తేమ, బలాన్ని ఈ ఆహారం అందించడంతో ఆరోగ్య పరంగా కూడా దీనికి ప్రాధాన్యత ఉంది.

### రైతుల ఆశల పండుగగా కూడా..

తొలి ఏకాదశి అన్నదాతలకు విశ్వాస పూరితమైన పర్వదినం. వర్షాలు సకాలంలో కురిసి, పంటలు సుసంపన్నంగా పండాలని కోరుతూ రైతులు ఇళ్లలో, దేవాలయాల్లో పూజలు నిర్వహిస్తారు. అతివృష్టి లేదా అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా ఉండాలని భగవంతునికి ప్రార్థనలు చేస్తారు. ఏరు ముందా.. ఏకాశి ముందా? అనే సామెత ఈ సందర్భంలోనిదే. ఇది వర్షాభిప్రాయాలపై పాతకాలం నుంచి వస్తున్న భవిష్యద్వాణిగా వ్యవహరిస్తారు.

### వ్రతాల వరుసకు ఆరంభం

ఈ శయన ఏకాదశి ద్వారా ప్రారంభమైన చాతుర్మాస కాలంలో భక్తులు పలు పవిత్ర వ్రతాలను చేపడతారు. శ్రావణ మాసంలో వరలక్ష్మీ ్మ వ్రతం, శ్రవణ శుక్రవారాల నోములు, బాద్రపద మాసంలో వినాయక చవితి, ఆశ్వయుజంలో నవరాత్రులు, దసరా, దీపావళి వంటి పండుగలు వరుసగా వస్తాయి. ఇవన్నీ భక్తి, నియమానిష్ఠల ప్రాముఖ్యతను తెలిపే సాంప్రదాయ పరంపరలో తొలి మెట్టు ఈ ఏకాదశి. తొలి ఏకాదశి పర్వదినం భక్తులకే కాదు, ప్రకృతి, పంట, ఆరోగ్యం, కుటుంబమన్న అన్నింటికీ శుభారంభానికి సంకేతంగా నిలుస్తుంది.

### పండుగలకు ప్రారంభ సంకేతం.. తొలి ఏకాదశి

**– బోగ మహేష్ పంతులు, చిన్నకాపర్తి**



హిందూ సంప్రదాయంలో తొలి ఏకాదశికు విశేష ప్రాముఖ్యత ఉంది. ఇది భక్తులకు ఆధ్యాత్మిక జీవనానికి ఆరంభ సూచిక. రాబోయే పండుగల పరంపరకు తొలి సూచికగా నిలిచే పవిత్ర తిథి తొలి ఏకాదశి. ఈ రోజుతో చాతుర్మాస వ్రతాలు ప్రారంభమవుతాయి. ఇది దేవతా పూజలకు, ఆధ్యాత్మిక సాధనకు ప్రాముఖ్యమైన కాలం. ఏకాదశి నాడు విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పఠనం వంటి ఆచరణలు అత్యంత పుణ్యప్రదమైనవి. తొలి ఏకాదశి రోజు భగవంతుని నామస్మరణ, ఉపవాసం చేయడం వల్ల సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల వ్రతఫలం సమానంగా లభిస్తుంది. భక్తికి మార్గదర్శకంగా, పండుగల శ్రేణికి ఆరంభ సంకేతంగా తొలి ఏకాదశి నిలుస్తుంది.

## స్కెలాప్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి

### రైతు సంఘం నాయకులు జి.రవిగౌడ్ బ్యాంక్ మేనేజర్ కు ఆత్మీయ సన్మానం



**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** ములుగు మండలం జంగాలపల్లి లోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ బాబు ని రైతు సంఘం ఆధ్వర్యంలో మొదటి సారి కల్సి న సందర్భంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం ములుగు మండల నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ స్కెలాప్ ప్రకారం రైతు లకు రుణాలు ఇవ్వాలని ఈ బ్యాంక్ పరిధిలో 7 గ్రామ పంచాయతీ ల పరిధిలో ని రైతులు ఈ బ్యాంక్ ద్వారా పంట రుణాలు తీసుకుంటున్నారని అందరికి పట్టాలు లెనందున పహాణి నకల్ ద్వారా గతం లో ఇచ్చిన విదంగా రైతు లందరికి పంట రుణాలు యధావిధిగా ఇవ్వాలని చూసించడం జరిగింది. మేనేజర్ సానుకూలంగా స్పందించి రైతు లకు నిరంతరం సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో గుట్ట మీది మునలయ్య ఆలయా ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు. అల్లెం కృష్ణ మూర్తి. ఈక శ్రీనివాస్. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ కు విద్యార్థులు దూరంగా ఉండాలి

### మేకల మహేందర్, స్వామి దాస్

*ములుగు, జూలై 5, ప్రభాతవార్త :*

జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో బండారుపల్లి గ్రామం లోని తెలంగాణ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, ర్యాగింగ్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, ఒక విద్యార్థి వలన మరో విద్యార్థికి తన మాట వల్లకానీ, ప్రవర్తన వల్లకానీ మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టడం ర్యాగింగ్ కిందికి వస్తుందని, ర్యాగింగ్ జోలికి వెళ్లోద్దని, విద్యార్థి దశ ఎంతో విలువైనదని, మంచిగా చదవుకొని బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని సూచించారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యాహక్కు చట్టం మరియు బాల్యవివాహ నిరోధకచట్టం గురించి వివరించి ఉచిత న్యాయం ఎలా పొందాలో చెప్పారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమృత రెడ్డి, అధ్యాపకులు ఏ. రాజేష్ కుమార్, బి. శ్రీనివాస్, ఎం. రాము, ఎం. రామనీల మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.